నల్లగొండ జిల్లాలో సైనికశాసనం
4-వ పేజీ

ఆంధ్రపత్రిక.

కృష్ణాజిల్లా మహిళాసభ తీర్మానాలు
3-వ పేజీ

316554

The Andhra Patrika, Madras. } Regd No. 1118. Vol. 33 TUESDAY 26th November 1946 No, 200 వెల ఒకఅణా { Founder: K.Nageswara Rao

"ముస్లింలీగ్ అనుసరిస్తున్నది హిట్లర్ పద్ధతే"

"బ్రిటిష్ ఫేసిజాన్ని అణగదొక్కిన కాంగ్రెస్‌కు ఇది ఒక లెక్కలోది కాదు"

పండిట్ నెహ్రూ గంభీరోక్తి: మీరట్ కాంగ్రెస్ మహాసభ సమాప్తి

కాంగ్రెస్‌శిబిరం, (మీరట్) నవంబర్ 24: "ముస్లిం లీగ్ మనదేశంలో హిట్లర్‌పద్ధతినే అవలంబిస్తున్నది. మానవులపై తోటి మానవులలో ఘోరవిద్వేషాన్ని రెచ్చగొట్టడం, దౌర్జన్యాన్ని పురికొల్పడం ఇవి హిట్లర్‌పద్ధతులే "ముస్లింలిగ్ ఫేసిజం" ఫలితంగానే అందుకు ప్రతిగా దేశంలో "హిందూ ఫేసిజం" తల ఎత్తింది. బ్రిటిష్ ఫేసిజమునే అణచివేసిన కాంగ్రెస్‌కు ఈ రెండుతలల కొత్త ఫేసిజాన్ని అణచివేయడం ఒక లెక్కలో పనికాదనే నానమ్మకం." అని కేంద్రప్రభుత్వ ఉపాధ్యక్షుడు పండిట్ నెహ్రూ మతకలహ పరిస్థితిపై ప్రతిపాదించిన తీర్మానాన్ని బలపరుస్తూ నేటి కాంగ్రెస్ మహాసభలో గంభీరంగా ఉపన్యసించాడు.

"నేను రక్తపాతానికి భయపడేవాడినికాదు. దీన్ని మనం ధైర్యసాహసాలతో ఎదుర్కోవాలి దేశంలో ఏర్పడిన మతవైషమ్య పరిస్థితి శాంతిస్తుందనే ఆశిస్తున్నాను ఇదివరలో అనేక ప్రమాదాలను ఎదుర్కొన్న కాంగ్రెసు, ఈ పరిస్థితిలో తన బాధ్యతను నిర్వర్తించడానికి ఎన్నటికీ వెనుకాడదు." అని కూడా నెహ్రూ ఉద్ఘాటించాడు.

మొన్న శనివారంనాడు ప్రారంభమైన 54-వ కాంగ్రెసు మహాసభ నేటి సాయంత్రంతో సమాప్తమైంది మొత్తం ఇవ్వాళ ఆరు తీర్మానాలను ఆమోదించారు మత సామరస్య స్థాపనకు కాంగ్రెస్ కృషిచేయాలని రాష్ట్రపతి కృపలానీ సభికులకు ఉద్బోధించాడు.

మీరట్, కాంగ్రెసుశిబిరం, నవంబరు 24 మతకలహాలనురించిన తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ డా॥ రాజేంద్రప్రసాదుగారు ఇలా ఉపన్యసించారు

"దేశంలో ఇప్పుడు జరుగుతున్న దుర్ఘటనలకు మనం సిగ్గుతో తలవాల్చుకోవలసి వస్తున్నది మతసామరస్య సందేశాన్ని పల్లెపల్లెలోనూ దేశముయొక్క మారుమూలల్లోనూ కూడా ప్రచారంచేసి, ఈ ప్రస్తుత సంక్షోభాన్ని అరికట్టడం ప్రతికాంగ్రెసు సేవకునియొక్కయు విధి అయి ఉన్నది మనము విదేశీయ ప్రభుత్వంతో పోరాడినపుడల్లా అపరిమితమైన ఆత్మనిగ్రహం చూపించాము అటువంటివారం గృహకలహాలను ఎదుర్కోవలసి వచ్చేటప్పటికి ఆత్మసంయమం యావత్తూ కోల్పోయి విశృంఖలంగా చెలరేగడం, అత్యంతశోచనీయమైన విషయంకాదా?

ఒక పక్షం హింసను ప్రచారంచేస్తున్నప్పుడు, రెండోపక్షంవారు అహింసతో ఆక్రమణను చేసుకోడం దుర్ఘటమే నన్న విషయం నేను ఎరుగుదును. కాని ఏ పాపమూ ఎరుగని అమాయక ప్రజలను హింసించి పగసాధించుకోడం ఎట్టి పరిస్థితులలోనూ క్షంతవ్యంకాదు" ఆల్లరులలో నష్టపడినవారికి తక్షణమే సహాయం చెయ్యాలిఅని రాజేంద్రప్రసాదుగారు విజ్ఞప్తిచేసి ఉపన్యాసం ముగించారు రాజేంద్రప్రసాదు ప్రతిపాదించిన తీర్మానాన్ని బలపరుస్తూ మౌలానా అబుల్ కలాంఆజాద్‌గారు ఇలా అన్నారు — "కాంగ్రెసు ఇప్పుడు దేశంలో చెలరేగుతున్న మతకలహాలను ధైర్యసాహసాలతో తుద ముట్టించాలి, లేదా కాంగ్రెసుకు వినాశం తప్పదు. మన దురదృష్టవశాత్తు, మనదేశానికి చాలాకాలం నుంచిమతకలహాలపరిపాటిఅయిపోయినది కాని ఈసారి మహోగ్రమైన దావానలం రగుల్కొన్నది ఈ దావానలము దేశమంతటా చుట్టబెట్టి, యావన్మంది భారతీయులను మింగివేయడానికి జాలుకలుజాపుతున్నది. ప్రస్తుత పరిస్థితిని పరిష్కరించవలసిన బాధ్యత ప్రధానంగా కాంగ్రెసుమీద ఉన్నది

కాంగ్రెసుకు చెందిన హిందువులూ ముస్లిములూ, దేశంలో ఏమి జరిగినప్పటికీ మంచిజరిగినా, చెడుజరిగినా ఉభయులూ సమానంగా బాధ్యతవహించాలి, మేలయితే స్తుతీ కీడయితే నిందా ఈ రెంటిలోనూ ఉభయులూ సమానంగా పాలుపంచుకోవాలి

కాంగ్రెసుకు చెందిన ప్రతి హిందువూ ప్రతి ముస్లిమూ ఆత్మపరీక్ష చేసుకొని నా హృదయం నిజంగా ద్వేషరహితంగా ఉన్నదా, అని ఎవరికి వారు ప్రశ్నించుకోవాలి మన మెంత నిస్పృహతో పడిపోయినప్పటికీ, ప్రస్తుత పరిస్థితిని పరిష్కరించగల సంస్థ కాంగ్రెసు ఒక్కటే ననేసంగతి మనం విస్మరించకూడదు (హర్షధ్వానాలు) కాంగ్రెసు జాతీయసంస్థ అవడంవల్ల, ప్రస్తుతవ్యాధిని ధూపూపల

(2-వ పేజీ చూడుడు)

మహాత్ముని అస్వస్థత

ఆందోళన పడవద్దని డా॥ సుశీల ప్రకటన

శ్రీరాంపూరు, నవంబరు 24 గాంధీ మహాత్ముడు నిన్న చాందిపూరులో పడవ మీద పోవుచుండగా, ఆయనకు వాంతులు భేదులు ప్రారంభమైనవి నిన్న చాందిపూరులో ఆయన సాయంకాల ప్రార్థనం జరిపియుండెను. డా॥ సుశీలానాయరుగారు తెలియజేసినదానినిబట్టి మహాత్మునకు ఇప్పుడు స్వస్థతగానే ఉన్నది ఆందోళనపడవలసిన అవసరమేమీ లేదనిన్నీ యిందువల్ల మహాత్ముని కార్యక్రమమునకేమీ ఆటంకము కలుగలేదనిన్నీ ఆమె తెలియజేసెను.

సంస్థానాధీశుల లాలూచీ వ్యవహారం

సంస్థాన ప్రజాసమస్యలపై ఇక ఉపేక్షించరాదని కాంగ్రెస్ మహాసభలో డాక్టర్ పట్టాభిగారి ఉద్బోధ

"ప్రజాప్రాతినిధ్యంలేని రాయబారాలసంఘాన్ని ప్రజలు గుర్తించరు"



కాంగ్రెసు శిబిరం, (మీరట్) నవంబరు 24 "అనేక స్వదేశ సంస్థానాలను ఒకదానితో ఒకటి కలిపివేయడానికి కొంత తతంగం జరుగుతున్నది ఏ విధంగా చూసినప్పటికీ ఇది సంస్థాన ప్రజల క్షేమం నిమిత్తం జరుగుతున్న తతంగమని చెప్పడానికి వీల్లేదు సంస్థానాధీశులు తమలోతాము లాలూచీ పడి లోపాయికారిగా జరుపుతున్నపనేగాని, సంస్థాన ప్రజాభిమతాన్ని తెలుసుకుని జరుపుతున్నది కాదు," అని అఖిలభారత సంస్థాన ప్రజామండలి అధ్యక్షుడు డా॥ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారు నేటి కాంగ్రెసు మహాసభలో స్వదేశ సంస్థానాల భవిష్యత్తుపై తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ తీవ్రమైన హెచ్చరిక చేశారు

సంస్థానాధీశులు నియమించే రాయబారాల సంఘంలో ప్రజాప్రతినిధులకు స్థానం లేకపోయినట్లయితే, ఆ సంఘాన్ని సంస్థాన ప్రజాబాహుళ్యం ఎన్నటికి గుర్తించదనీ, భారతదేశ రాజ్యాంగపరిషత్తుకు సంస్థాన ప్రజలే తమ ప్రతినిధులను ఎన్నుకోవడం అవసరమనీ, సంస్థాన ప్రజాస్వాతంత్ర్యోద్యమం యావద్భారత- స్వాతంత్ర్యోద్యమంలో ఒక ముఖ్యమైన భాగమేననీ కూడా డా॥ పట్టాభిగారు ఉపన్యసించారు

కాంగ్రెసు శిబిరం (మీరట్) నవంబరు 24 [62 భారతసంస్థానాలను ఒక స్వతంత్రసమాఖ్యగా (ఫెడరేషన్) యేర్పరిచి తద్వారాభవిష్యద్భారత జాతీయ కేంద్ర ప్రభుత్వంతో ఈ సంస్థానాల ప్రతిపత్తిపై రాయబారాలు సాగించడానికి ఒక ప్రయత్నం జరుగుతున్నట్లు తనకుఖచ్చితమైన ఒక రహస్యపత్రంద్వారా తెలిసిందని అఖిలభారత సంస్థానప్రజామండలి తాత్కాలికాధ్యక్షుడు డా॥ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు, నేడు మీరట్ కాంగ్రెసు మహాసభలో సంస్థానాలకు సంబంధించిన తీర్మానాన్నొకటి ప్రతిపాదిస్తూ ప్రకటించాడు ఇప్పుడు డా॥ పట్టాభి ప్రతిపాదించిన ఈ తీర్మానం యి తకు రెండురోజుల క్రితం విషయనిర్ణయసభలో ఆమోదింపబడింది సంస్థానాలస్వతంత్ర సమాఖ్యనీకీము నుద్దేశించి డా॥ పట్టాభి యీ అన్నాడు "సంస్థానాలను ఒక స్వతంత్ర సమాఖ్యగా యేర్పరుద్దామని చేసే యీయత్నం ప్రజలకేమీ లాభకరంగాదు పైపెచ్చుయిది సంస్థానప్రజల సమాలోచనమీద జరగడంలేదు, సంస్థానాధిపతులు తమలోతామేపంచ్రపదించుకొని ఈ ఎత్తు ఎత్తారు ఈ ఎత్తువలన అంటే సంస్థానాధిపతుల సమాఖ్య ఏర్పరచడం ద్వారా మనం ఎక్కడ ఉన్నామో అక్కడే ఉంటాముగాని ఒక్క అడుగుగూడముందుకు వేయలేము, అదిగాక దీనిమూలంగా సంస్థానాల సమస్యను పరిష్కరించడం మరింత కష్టసాధ్యమవగలదని నేనుసంస్థానాధీశులను హెచ్చరిస్తున్నాను"

"తమ ప్రతిపత్తి విషయమై భవిష్యద్భారత జాతీయప్రభుత్వంతో రాయబారాలు సాగించేందుకై సంస్థానాధిపతులు తమంతతామే స్వతంత్రించి యేర్పాటు చేసుకొనే రాయబార సంఘాన్ని సంస్థానప్రజలు గుర్తించరు ఈ రాయబారసంఘంలో సంస్థాన ప్రజాప్రతినిధులు చేర్చబడాలి సంస్థానాల సమస్యను కాంగ్రెసు ఉపేక్షించి ఊరుకొనే సమయం దాటిపోయింది ఈ సంస్థానాల భవితవ్యం ఎలా ఉండాలనే విషయం, దీర్ఘంగా ఆలోచించి తగుపరిష్కారంచేయవలసియుంటుంది ఈ విశాల భారతదేశంలో యేదో ఒకభాగానికే స్వాతంత్ర్యం లభించడంతో సరిపోదు యావద్భారతదేశం సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని పొందాలి

"సాధారణంగా ఈ సంస్థానాలు, అభివృద్ధి నిరోధక దమననీతిని అనుసరిస్తున్నప్పటికీ, పూర్వం యిదేపంథాలో నడిచిన జమీందారు లిప్పుడు న్యాయమైన పరిష్కారానికి ఎలా ఆతురతపడుతున్నారో, అలాగే సంస్థానాధిపతులు తమ అభివృద్ధి పథాన్ని మార్చుకొని, జమీందారులు తెచ్చుకొన్న బుద్ధిని త్వరలోనే అలవర్చుకొంటారు"

సంస్థానాల విషయమై డా॥ పట్టాభి ప్రతిపాదించిన తీర్మానాన్ని నెహ్రూ బలపరిచాడు

డా॥ పట్టాభి తీర్మానాన్ని బలపరస్తూ, సంస్థానాధిపతులు తలపెట్టిన యీ స్కీము జయప్రదం కాలేదనీ, యీ అభివృద్ధినిరోధకతత్వాన్ని నిర్మూలించడానికి, కాంగ్రెసు మార్గంలో సంస్థాన ప్రజలను సంఘటిత పరచడము విజాతీయమార్గం లేదనీ, సంస్థానప్రజల పురోభివృద్ధికి ఒక్కటే దారి గాక, బ్రిటిషు పొలిటికల్ డిపార్టుమెంటు గూడా అడ్డు తగులుతోందని బల్వంతరాయ్ మెహతా అన్నాడు.

సోషలిస్టుపార్టీకి చెందిన అశోక్ మెహతా పట్టాభి తీర్మానానికి ఒక సవరణ ప్రతిపాదించాడు ఈ సవరణనే, విషయనిర్ణయసభలో అరుణ ప్రతిపాదించింది సంస్థానాధీపుల దమననీతి బాగా విజృంభించిన, కాశ్మీర్, తిరువాన్కూరు మొదలు సంస్థానప్రజలకు కాంగ్రెసు సంపూర్ణమైన సహాయమివ్వాలని యీ సవరణలో ఉద్ఘోషింపబడింది "తాత్కాలిక ప్రభుత్వంలో ముస్లింలీగులా బ్రిటిషు ప్రభుత్వపక్షంగా వ్యవహరిస్తుందో అలాగే సంస్థానాధిపతులు గూడా ముఖ్యంగా కాశ్మీర్ హైదరాబాద్ లలో వ్యవహరిస్తున్నారు ప్రజలు పోరాటం సాగించడానికై కాంగ్రెసు ఆదేశంకోసం ఎదురుచూస్తున్నారు కాబట్టి వెంటనే కాంగ్రెసు సంస్థానప్రజల పోరాటానికి తన ఆదేశాలను పంపించాలి" అని అశోక్ మెహతా తన సవరణను ప్రతిపాదిస్తూ అన్నాడు ఈ సవరణను అచ్యుతపట్వర్ధన్ బలపర్చాడు ఇంకా మనస్వా

(3వ పేజీ చూడుడు)

నూతన రాష్ట్రపతి పదవిని స్వీకరించినప్పుడు ఆహ్వానసంఘ ఉపాధ్యక్షురాలు ఆచార్య కృపలానీకి కాంగ్రెస్‌హారం వేస్తున్న దృశ్యం.

నాయకుల ప్రయాణం

మీరట్, నవంబర్ 25: సర్దార్ వల్లభాయి పటేల్, డా॥ రాజేంద్రప్రసాద్ గారలు డిల్లీకి ప్రయాణమైవెళ్లారు. రాష్ట్రపతి ఈ రాత్రికి ఢిల్లీ చేరతాను.

"రాజ్యాంగ స్వరూప నిర్ణయంపై ప్రజాపరిషత్తు సభ్యులకు ఏ. ఐ. సి. సి. ఆదేశం ఇవ్వాలి"

జయప్రకాశ నారాయణగారి ప్రతిపాదన

మీరట్, నవం 24: అఖిల భారత కాంగ్రెసు సోషలిస్టుపార్టీ నాయకుడు, జయప్రకాశ్ నారాయణ్, కాంగ్రెసు ప్రణాళికపై ఒక తీర్మానాన్ని ప్రతిపాదించాడు. అఖిల భారత కాంగ్రెసు సంఘసభ్యులను సమావేశపరచ కాంగ్రెసు అధ్యక్షునికోరుతూ, యీ అ. భా. కాం. సభ్యులు ఒక వారంరోజులపాటు చర్చలు జరిపి, రాజ్యాంగపరిషత్తులో పాల్గొంటున్న కాంగ్రెసు ప్రతినిధులం భారత స్వరాజ్యం ఏరూపంలో ఉండాలో నిర్ణయించడానికి ఆదేశాలివ్వాలని జయప్రకాశ్ కాంగ్రెసు ప్రణాళికను దృష్టిలో పెట్టుకొని, యావద్భారత సంపూర్ణ స్వరాజ్యస్వరూపం యెలా ఉండాలో అఖిల భారత కాంగ్రెసు సంఘసభ్యులే నిర్ణయించడానికి, తగినవారని సమర్థులని రాజ్యాంగ పరిషత్తులో పాల్గొనే కాంగ్రెసు ప్రతినిధులుగారని జయప్రకాశ్ ప్రకటించాడు.

"సామ్యవాద సిద్ధాంతాలమీద భవిష్యద్భారత ప్రభుత్వాన్ని నిర్మించడానికి కొందరు కాంగ్రెసు వాదులు ఒప్పుకోలేదు కాని నా యీతీర్మానంలో, అటు గాంధేయులకు, యిటు సోషలిస్టులకు అంగీకార యోగ్యములకు సిద్ధాంతాలఁపొందుపరుపబడ్డాయి. దేశంలో దారిద్ర్యాన్ని రూపుమాపి సామాన్యప్రజల జీవనప్రమాణాన్ని అభివృద్ధి చేయాలని కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికలోవున్నది. ఆ ఎన్నికల ప్రణాళికను యీ తీర్మానం ఆమోదించింది." అని జయప్రకాశ్ నారాయణ్ అన్నాడు.

జయప్రకాశ్ ప్రతిపాదించిన యీ తీర్మానాన్ని బలపరస్తూ, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు ఆచార్యరంగా మాట్లాడాడు.

"మహాత్మాగాంధీజీ నాయకత్వం క్రింద భారతజాతీయ కాంగ్రెసు చేసిన కృషి, రాజకీయసిద్ధాంతాలతో మేళవింపబడి జీవాణువులుగా అభివృద్ధిజెందుతూ పరిపూర్ణత్వాన్ని పొందినదనడానికి తీర్మానమే నిదర్శనం. కాంగ్రెసుఎన్నికల ప్రణాళికలోని చాలా విషయాలు యీ తీర్మానంలో ఉన్నాయి. ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలను శాసనసభా సభ్యులు అమలుపరచేటట్లుచేయడం చాలా కష్టమైనపనిగా అనుభవంమీద తెలుసు కాబట్టి కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికను పట్టుదలతోటి విశ్వాసంతోటి వివిధరాష్ట్రాలలోని శాసనసభాసభ్యులు అమలుజరిపేటట్లు చూడడం కాంగ్రెసు విధి."

జయప్రకాశ్ ప్రతిపాదించిన యీ తీర్మానంవల్ల, ఒక రాజకీయ రంగంలోనే గాక, ఆర్థిక, సాంఘిక రంగాలలోగూడా కాంగ్రెసు ప్రజాస్వామిక సిద్ధాంతాలపై నేర్పువహరించాలని కాంగ్రెసు కోరుకున్నట్లు తెలుస్తుంది గాంధిజం, సోషలిజం మధ్య చక్కని సంబంధాన్ని యీతీర్మానం నెలకొల్పుతుందని శంకర్రావుదేవ్ అన్నాడు.

దీనికి మిత్రా ప్రసాద్ మిశ్రా ఒక సవరణ ప్రతిపాదిస్తూ యీ తీర్మానంలో ఆగస్టు తీర్మానంగూడా కలపాలని అన్నాడు. ప్రసాద్ మిశ్రా సవరణ ఆమోదింపబడి తీర్మానం నెగ్గింది.

కాంగ్రెస్ మహాసభ

మరికొన్ని విశేషాలు

[ఆంధ్రపత్రిక విలేఖరి]

మీరట్, నవం 24: మీరట్ కాంగ్రెసు సమావేశంలో ప్రేక్షకుల దృష్టినాకర్షించిన విశేషములు కొన్నికలవు.

కాంగ్రెసు వాలంటీరులానున రుస్తుఖ్ ధరించిన పిచ్చివాడొకడు సభావేదికమీదకెక్కి, ఆవేదికమీద యిటువైపునుంచి అటువైపుకు అడ్డముగా నడుస్తూ యీలా వేస్తున్నాడు. కాని యింతతోనే ఒకరు సభలోనుంచి లేచి "పిచ్చివాడు! పిచ్చివాడు!" అని కేకవేశారు. ఈ కేక వేసియుండకపోయినట్లయితే, నెహ్రూగారు వాడిని ఒక్క తన్ను తన్ని పంపించియుండేవాడు. కాని, అక్కడ ఉన్నవారు ఆ కేకవిని మర్యాదగా వానిని బయటకుపంపించారు.

ఒక కుర్రవానికి, వాని తండ్రి ముచ్చటపడి, సర్వసేనాపతి (ఫీల్డు మార్షలు) పలకడుస్తులను తొడిగి సభకు పంపించాడు ఆకుర్రవాడు గంభీరమైన యీవేషంతో అటు యిటు చాలా బడాయిగా తిరగడం సాగించాడు. గత సంగ్రామంలో బ్రిటిషు సేనలను జర్మనీమీద కు నడిపించిన బ్రిటిషు సేనాధిపతియైన ఫీల్డు మార్షలు మాంటుగా మెరీలానున తన దర్పం చూపించాడు. మొత్తంమీద భారత జాతిలో కూడా ఒక మాంటుగామెరీ తయారవుతున్నట్లుగానే కన్పించింది. మన రాజకీయ తత్వం రంగుమారిపోతోంది. ఆ విషయంలో సందేహంలేదు లేవు.

(2వ పేజీ చూడుడు)

ముస్లింలీగు వింతవైఖరి: గజ్నిఫరాలీ సమర్థన

న్యూఢిల్లీ, నవంబరు 24: ఇండియా ప్రభుత్వ ఆరోగ్యశాఖ సభ్యుడు గజ్నిఫరాలీఖాన్‌గారు నేడొక ప్రకటన గావించుచు మండిత జవహర్లాల్ నెహ్రూగారు తనపార్టీ వైఖరిగాని, ఇతరుల వైఖరిగారి స్పష్టముగా అర్థముచేసికొనకుండ భావోద్రేకంతో ప్రకటనలు గావింపనలవాటు పడినవారనుచున్నాడు.

'అక్టోబరు 23 తేదీన రాజప్రతినిధి తనకువ్రాసిన లేఖను పండిత నెహ్రూగారు విడుదలచేసియున్నారు. 'మే 16 తేదీన బ్రిటిషు అమాత్య రాయబారవర్గము వారు ప్రకటించిన స్కీమును, ఈ స్కీముకు మే 25 తేదీన గావింపబడిన వివరణమును అంగీకరించినగాని ముస్లిమ్‌లీగు తాత్కాలిక ప్రభుత్వములో ప్రవేశింపలేదని నేడు నేను జిన్నాగారితో స్పష్టముగా చెప్పియున్నాను. దీనినంగీకరించుటకుగాను త్వరలో ఆయన ముస్లిమ్ లీగు కొన్నిలును సమావేశ పరుపవలెనని

(2వ పేజీ చూడుడు)

గంటల పంచాంగం

వ్యయ సం॥ మార్గశిర శు॥ తృతీయ
1946 సం॥ నవం 26 మంగళవారం
మం॥ తృతీయ 24-0 మూ రా 11-13 వర్జ్యం రా 9-14 ల 11-13 కు.
శు॥ తృతీయ నవం 27 బుధవారం
బు॥ తృతీయ ఉ 6-53 పూ సా రా 2-19 వర్జ్యం ప 10-4 ల 11-52 కు.

ఆంధ్రపత్రిక
వ్యయ సం॥ మార్గశిర శు॥ తృతీయ
మంగళవారము

కాంగ్రెస్ తీర్మానాలు

కాంగ్రెసు మహాసభ మీరట్ సమావేశము పూర్తి అయినది దేశమును ఎదుర్కొనుచున్న వివిధసమస్యల పరిష్కారమునకు మార్గముల తెల్పుచు అనేకముఖ్యమైన తీర్మానములను మహాసభ చేసినది సమావేశాంతమున ప్రతినిధులు నుద్దేశించి పండిట్ గోవిందవల్లభపంత్ గారి విధముగ హెచ్చరించిరి. "ఈ మహాసభకు హాజరైనట్టి ప్రతినిధులు యావన్మందీ, ఈ తీర్మానముల సందేశమును వాడవాడకు తీసుకొనివెళ్లి ఆ తీర్మానములప్రకారము నడుచుకొందురని ఆశించుచున్నాను"

దాదాపు పది తీర్మానములను మహాసభ ఆమోదించినది ఇంగ్ కాంగ్రెస్ ముందు కార్యక్రమమునకు సంబంధించినవి నాలుగు తీర్మానములు, నాలుగుమాసములుగ దేశమును కల్లోలపెట్టుచున్న మతకలహములకు సంబంధించిన తీర్మానము, రాజ్యాంగ పరిషత్తులో కాంగ్రెస్ ప్రతినిధులు అనుసరింపవలసిన విధానమును నిర్ణయించు తీర్మానము, కాంగ్రెస్ ఋణాళికను వివరించు తీర్మానము అత్యంతప్రధానమైనవిగ పేర్కొనవలెను

మతసమస్యా పరిష్కారమునకు దౌర్జన్యపద్ధతులు నిష్ప్రయోజనములని హెచ్చరించి, పరపరిపాలన అంతరించి భారతదేశము సంపూర్ణ స్వాతంత్ర్యమును పొందిననాడే ఈ మతసమస్య పరిష్కారము కాగలదని "మతసమస్య" తీర్మానము విస్పష్టము చేసినది కనుక ఒక వైపు కల్లోలము నివారించుటకు, శాంతి భద్రతల నెలకొల్పుటకు ప్రయత్నించుచు మరొకవైపున సంపూర్ణ స్వాతంత్ర్యమును సత్వరము గ పొందుటకు కృషిచేయవలెనని ఈ తీర్మానము సూచించుచున్నది

కాంగ్రెస్ స్థాపింప సమకట్టిన స్వతంత్రభారతదేశ స్వరూపమును "కాంగ్రెస్ ప్రణాళిక" తీర్మానము నందు వివరించి, దానిని సాధించుటకు కాంగ్రెస్ ప్రతినిధులు రాజ్యాంగపరిషత్తునం దేమి చేయవలసినదియు "రాజ్యాంగపరిషత్తు" తీర్మానమున సూచించిరి

కాంగ్రెస్ అధికారమును ఎన్నడు ఏ ఒకవర్గమునకు కోరియుండలేదు. ఏ ఒకపక్షమును అధికారపీఠము నెక్కించుటకు స్వాతంత్ర్యపోరాటమును సాగించియుండలేదు. 1942 వ సంవత్సరము ఆగస్టు 8 వ తేదీన బొంబాయి లో సమావేశమైన అఖిల భారత కాంగ్రెస్‌సంఘము "పాలములలో పాటుపడుచున్న రైతులకు కర్మాగారములో కష్టపడుచున్న కార్మికులకు పరిపాలనాధికారము లభింపచేయుటే కాంగ్రెస్ లక్ష్యము" అని స్పష్టముగ ప్రకటించియుండెను. కాంగ్రెస్ లక్ష్యము "స్వతంత్రభారత రిపబ్లిక్ స్థాపనే" అని తీర్మానము ప్రకటించుచుండ సోషలిస్టులు "స్వతంత్ర భారత సోషలిస్టు రిపబ్లిక్" అని నవరింపవలసినదిగ సూచించిరి.

తీర్మానము సోషలిజంను నిర్వచించినదనియు, 'సోషలిస్టు' అను పదమునకు అనేక విపరీతార్థములు ప్రచారమునందున్నవి కనుక 'సోషలిస్టు' అను పదమును వాడుటకంటె దానిని నిర్వచించుటే యుక్తమని అధ్యక్షుడు ప్రకటించెను.

స్వతంత్రసోషలిస్టు రిపబ్లిక్ స్థాపన కాంగ్రెస్ లక్ష్యమైనందు ననే నేడు ప్రతీపశక్తులన్నియు ఏకమై కాంగ్రెస్ కార్యక్రమమున కవరోధములు కలిగింప ప్రయత్నించుచుండెను. అవరోధములనధిగమించుటకు కాంగ్రెస్ నాయకులునిశ్చయులైయుండిరి. తమకుగ తాము, కేంద్రప్రభుత్వము నిరుపయోగమని నిరూపణయగువరకు, ప్రభుత్వమునుండి విరమింపమని సర్దార్ పటేల్ ప్రభృతులు ప్రకటించిరి. కాంగ్రెస్‌ప్రతినిధులు వారి ప్రకటనమును ఆమోదించిరి.

కేంద్రప్రభుత్వమును రాజ్యాంగ పరిషత్తును కూడా భగ్నము చేయుటకు ప్రబల ప్రయత్నములు జరుగుచున్నవి. రాజప్రతినిధి ప్రభుత్వ రథచక్రముల తొలగించివేసెనని కేంద్రప్రభుత్వ ఉపాధ్యక్షుడు పండిట్ నెహ్రూ ప్రకటించెను. వైస్రాయి కాంగ్రెస్ పక్షపాతియై కాంగ్రెస్‌కు అనుకూలముగ ప్రవర్తించుచుండెనని ఆరోపణచేసి లీగ్ ప్రతినిధులు ఎవ్వరు రాజ్యాంగ పరిషత్తుకు హాజరుకారాదని ముస్లిం లీగ్ అధ్యక్షుడు జిన్నాగారు హెచ్చరించియుండిరి.

ఇందువలన పరిస్థితులు మరింత క్లిష్టమైనవి. నిన్నటిదినము గజన్ఫరలీఖాన్‌గారి ప్రకటనమును పరిశీలించిన, ముస్లిం లీగ్ ప్రతినిధులు కేంద్రప్రభుత్వమునుండి విరమింపరని స్పష్టమగుచున్నది. రాజప్రతినిధి కూడ ఈ విషయమై లీగ్‌వైఖరినే సమర్థించునట్లు కన్పించుచున్నది. అట్లయిన తిరిగి త్వరలోనే ప్రతిష్టంభన మేర్పడవచ్చును. మరొక పోరాటము అనివార్యమే యగును.

ఈ అవాంతరములు గుర్తించియే కాంగ్రెస్‌ను బలిష్ఠము చేయవలెనని, కాంగ్రెస్ వాదులందరు విభేదముల వదులుకొని ఏకమై ప్రజల ముందు కార్యక్రమమునకు సంఘటితపరచవలసిదని నెహ్రూ ప్రభృతులు హెచ్చరించియుండిరి.

కార్యదర్శి కాంగ్రెస్‌వ్యవహారములందు విశేషానుభవము గల కృపలానీ అధ్యక్షతను కాంగ్రెస్ బలపడి, శక్తివంతమైన సంస్థ కాగలదనుటకు సందేహములేదు.

ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థుల సమ్మె

హైదరాబాదు, (డెక్కన్) నంబరు 21: ఉస్మానియా విశ్వవిద్యాలయ కాలేజీలకు చెందిన విద్యార్థులు 600 మంది గత శనివారంనుండి సమ్మెచేస్తున్నారు. కాలేజీ పనిచేసే గంటలు 8-30 నుంచి 1-30 వరకూ అని మార్పుచేయవలసిందిగా విద్యార్థులు కోరారు. విశ్వవిద్యాలయాధికారులు అందుకు ఒప్పుకోలేదు. అందువల్ల ఈ సమ్మె జరుగుతోంది. విద్యార్థులు ఉమ్మడిగా వెళ్లి సర్ మీర్జా ఇస్మాయిల్‌ను కలుసుకొని తమ ఇబ్బందులు చెప్పుకోతలుస్తున్నారు. స్వ. వి.

సంస్థానాల సమస్య

(1 వ పేజీ తరువాయి)

తంత్ర్యపోరాటం ఆగిపోలేదని ముఖ్యంగా పొలిటికల్ డిపార్టుమెంటుతో సాగించాలని పట్వర్ధన్ అన్నాడు. "ఎక్కడో వేల మైళ్ల దూరంలో వున్న స్పెయిన్ ప్రజల పట్ల కాంగ్రెసు సానుభూతి వెల్లడించినాని, తన భుమిపంలో వున్న సంస్థాన ప్రజలకు, మీరు ఓపికపట్టి ఉండండి— అని చెప్పడం మినహా వేరేవిధంగాను సముచిత సలహాను కాంగ్రెసు యివ్వడం లేదు. కాబట్టి సంస్థాన ప్రజలకు, హృదయపూర్వకంగాను, సంపూర్ణంగాను చేయూత నిస్తానని వెంటనే కాంగ్రెసు ప్రకటించడం అత్యవసరం" అని పట్వర్ధన్ అన్నాడు.

"సంస్థానప్రజలు బాధ్యతాయుత ప్రభుత్వము నేర్పరుచుకోగలందులకు కాంగ్రెసు సహాయపడాలని మరియొక సవరణలో జ్వాలాప్రసాద్ కోరాడు. జోహిర్‌మాల్ జాంజిహోరాచౌదరీ ధారాసింగ్ తీర్మానాన్ని బలపరుస్తూ మాటలాడారు.

నెహ్రూ ప్రసంగం

సంస్థాన ప్రజలకు కాంగ్రెసు పరిగా సహాయపడడం లేదని కర్తలు వెలిబుచ్చిన అభిప్రాయాలు శుద్ధ అబద్ధాలని పండిట్ నెహ్రూ ఘాటుగా అన్నాడు. ఇలాంటి ప్రకటనలను చేసేవారు గూడా ఉన్నందుకు? తాత్కాల్యత పడుట నెహ్రూ తెలియజేశాడు. "సంస్థాన ప్రజాసుండలులు, సంస్థాన ప్రజాసభలు, వీటికి మాతృక కాంగ్రెసే. వీటిపట్ల కాంగ్రెసు చూపిన శ్రద్ధవల్లనే యిని ఉత్పన్నమవడం సంభవించింది" అని నెహ్రూ అన్నాడు.

రాజ్యాంగ సంస్కరణలను బహిష్కరిస్తూ ప్రస్తుతం పోరాటాన్ని సాగించవద్దని తాను హైదరాబాద్ సంస్థాన ప్రజలకు సలహా యిచ్చినట్లు పండిట్‌జీ ఒప్పుకొన్నాడు.

వేట్సు వీపుల్సు కాన్ఫరెన్సు అధ్యక్షుడి హోదాలో, ప్రస్తుత క్లిష్టదేశ పరిస్థితులను గమనించి ఆసలహా యిస్తానని, ఆ సలహాను అంగీకరించడానికి, నిరాకరించడానికి వారికి స్వేచ్ఛ యివ్వబడిందని నెహ్రూ తెలియజేశాడు.

జ్వాలాప్రసాద్ తన సవరణను ఉపసంహరించుకొన్నాడు. ఆశోక మెహతాసవరణ ప్రోనీడేయబడింది. తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

కాంగ్రెసు మహాసభ ముగిసిన అనంతరం సంస్థానాలనుంచివచ్చిన ప్రతినిధులనుద్దేశించి సలహారూపంగా కొంతసేపు నెహ్రూ ఇలా మాట్లాడాడు.

"సంస్థానాధీశులపై పిర్యాదులు చేసే సమయం దాటిపోయింది. సంస్థానాల దాస్యవిముక్తితో, భారతస్వాతంత్ర్యానికి లంకెయేర్పడింది. సంస్థానాల్లో యే ఉద్యమాన్ని ప్రారంభించిన సంస్థానప్రజలే దాని బరువుభారాలు మోయవలసి ఉంటుంది. కాని మీ పోరాటాల్లో కాంగ్రెసు సంపూర్ణంగా సహకరిస్తుంది. ఎటువంటి సహాయం కాంగ్రెసు మీకు చేయాలో మీరు తెల్పవలసి ఉంది. సంస్థానం ఏర్పరుచుకోదలచిన రాయబార సంఘాన్ని గురించి మాట్లాడుతూ, యీ రాయబార సంఘం సంస్థానాధిపతుల ఏజెంట్లేగాక వేరేమీ లేదని, యీ ఏజెంట్లు రాజ్యాంగ పరిషత్తులో రాయబారాలు జరుపవచ్చని నెహ్రూ అన్నాడు. కొన్ని సంస్థానాల్లో అభ్యంతర కరపరిస్థితులు సంభవిస్తున్నాయని సంస్థానాధీశులలో కొందరు, రాజ్యాంగపరిషత్తుకు వాయిదా వేయించాలని ప్రయత్నం చేస్తున్నారు. కొందరు రాజ్యాంగపరిషత్తులో చేరమని బహిరంగంగా ప్రకటించారని నెహ్రూ అన్నాడు.

గజన్ఫరాలీ సమర్థన

(1 వ పేజీ తరువాయి)

గూడ చెప్పియున్నాను' అని ఆ లేఖలో కలదు. ఈ లేఖను ప్రకటించుటవల్ల తనకేదో ఆధిక్యత చేకూరెనని పండితునకు తలచుచున్నాడు. కాని, 'మే 16 తేదీ ప్రకటనయందలి స్కీమును, మే 25 తేదీన దానికి గావింపబడిన వివరణను' అనువాక్యము పండిత నెహ్రూగారు అర్థము చేసికొనజాలరా? రాష్ట్రీయుల వర్గీకరణం స్కీములోని ప్రధాన విషయమని, ఉభయ పక్షములు అంగీకరించినగాని దానినిమార్చరాదు, రాజ్యాంగ నిర్మాణము పూర్తియైన తరువాత వర్గములనుండి విడిపోవు హక్కు స్వయంగా ప్రజలచే చలాయింపబడునని వివరణయందు కలదు. మే 25 తేదీ ప్రకటనచే స్పష్టీకరింపబడిన మే 16 తేదీ స్కీమును కాంగ్రెసు అంగీకరించుటలేదని ముస్లిమ్‌లీగ్ చెప్పుచున్నది. ముస్లిమ్‌లీగ్ నిర్యాణము యిరయని నెహ్రూగారికి తప్ప ప్రపంచ మంతటికి తెలియును. అనుపక్షము తనపార్టీ బైఖరియైనను నెహ్రూగారికి తెలియియున్న యెడల ఈవిషయము పండితునికి తెలియియుండెడిది. మే 25 తేదీ ప్రకటనచే స్పష్టీకరింపబడిన మే 16 తేదీ స్కీమును లీగుఅంగీకరింపవలెనని నెహ్రూగారు కోరుచున్నారా లేక తనచే మార్చబడిన స్కీమును లీగువారు అంగీకరింపవలెనని ఆయన కోరుచున్నారా? శాశ్వతపథకమును అంగీకరించుట యనగా ప్రజాప్రతినిధి పరిషత్తులో కూర్చుండుటకాదు. కొన్ని సిద్ధాంతములను, ఒకపద్ధతిని అనుసరించుట. ఈ సిద్ధాంతములను కాంగ్రెసు అనుసరింపనిరాకరించుచున్నది. ఇట్టి విషయమున లీగువారు ప్రజాప్రతినిధి పరిషత్తులో చేరుటవల్ల ప్రయోజనమేమి? ఈ సమస్యను స్పష్టంగా అర్థంచేసికొన్న తరువాత నెహ్రూగారు లీగుపై ఆరోపణచేసిన బాణుండెడిది. అని గజన్ఫరాలీగారనుచున్నారు.

ముస్లిమ్‌లీగు సభ్యులను తాత్కాలిక ప్రభుత్వమునుండి వెడలగొట్టవలెనని నెహ్రూగారును, కొందరు కాంగ్రెస్ నాయకులను వాంఛించుచున్నారని గజన్ఫరాలీగారు చెప్పుచు, అమాత్య రాయబారవర్గ ప్రకటనలను అనుసరింపబహిరంగముగా నిరాకరించిన కాంగ్రెసువారు ప్రభుత్వములో నుండి కాంగ్రెసువారి బూటకమునకు అసమ్మతి ప్రకటించుట తప్ప మరేమియు చేయని లీగువారు ప్రభుత్వములో నెందు కుండగూడదని యడుగుచున్నారు. ఈ పరిస్థితులలో ప్రజాప్రతినిధి పరిషత్తును జరుపుట మోసముచేయుటయని, అమాత్యపథకమును అంగీకరింపని కాంగ్రెస్ తప్ప మరెవ్వరు ప్రజాప్రతినిధి పరిషత్తులో నుండరని, ఈ మోసములో బ్రిటిషువారుగూడ భాగస్వాములుగా నుండుట తనకు అర్థమగుటలేదని గజన్ఫరాలీగారనుచున్నారు.

అధికారరీత్యా తాత్కాలిక ప్రభుత్వమును మంత్రివర్గమని పిలుచుట అందరికి సంతోషకరమేయైనను అది 1919 సం॥పు చట్టముక్రింద స్థాపింపబడిన కార్యనిర్వాహక వర్గమే నని, దానిలో ప్రధానమంత్రి యుండుటకు గాని, సమష్టి బాధ్యతయుండుటకు గాని అవకాశములేదని, తమకు అంగీకారమైన రాజ్యాంగ విధానమేర్పడినగాని తాము ఈస్థితిమారుటకంగీకరింపరగ నిజన్ఫరాలీగారనుచున్నారు.

కార్యనిర్వాహక వర్గములో అందరూ కలిసి పనిచేయుటకు పండిత నెహ్రూగారే అడ్డువానున్నారని, ఇతరులతో సమానప్రతిపత్తిపై కలిసిపనిచేయుట నెహ్రూగారికి తెలియదని గజన్ఫరాలీగారు చెప్పుచు ఇందుకు రెండు ఉదహరణలిచ్చుచున్నారు. (1) అల్లరుల విషయమై ప్రకటనచేయుటకు పూర్వము తనతోకూడ సంప్రదించారాము చేసిన 3 సభ్యుల నాలోచింపకుండుట (2) కార్యనిర్వాహక వర్గమునందలి తనతోడి సభ్యులపై అనాదరముగాను బాధ్యతారహితముగాను ఆరోపణలు గావించుట. ఇందువల్ల ప్రస్తుత వాదోపవాదములు చెలరేగినవి." అ. ప్రే.

కాంగ్రెస్ విశేషాలు

(1 వ పేజీ తరువాయి)

బాబు రాజేంద్రప్రసాదుగారు యిచ్చిన విందు మీసాలు తీసివేయించారు కాని, ఆయన తిరిగి మీసాలు పెంచుతారని విన్నాను.

కాంగ్రెసు అధ్యక్షునకు ఉండే మనోవ్యాకులములు, వ్యవహారబాధ్యతలు చాలా ఉంటాయి కాని యివన్నీ ఆచార్య కృపలానీగారికి సులభప్రాయంగా ఉన్నాయి. ఆయన ఫలాహారపుట్టి. హిందూస్తానీలో మాట్లాడుతూ, "ఏక్-బాత్-మై-భూల్-గయీ" అన్నారు. (ఒకమాట నేను మరచిపోయినాను అని అర్థం) కాని ఆ వాక్యం చివర "గయీ" అనేమాట స్త్రీలింగ పరమైన క్రియాపదము. ఆ వాక్యమును స్త్రీ పలికినప్పుడే "గయీ" అని చెప్పవలెను. పురుషుడు "గయా" అనకూడదు. ఇది హిందూస్తానీ భాషలో వ్యాకరణదోషం కాని, తన వాక్యాన్ని వినేవారు అపార్థం చేసికొంటారేమో అని భావించి, వెంటనే యిలా అన్నాడు బెంగాలులో నావాక్యమునకు ఎవ్వరూ తప్పపట్టరన్నాడు. ఎందుచేతనంటే అంతకుపూర్వమే తన భార్యను గూర్చి ప్రస్తావిస్తూ ఒక చమత్కారోక్తిని పలికియున్నాడు. ఆయన భార్య బెంగాలీ స్త్రీ.

కాంగ్రెసు సభకు కొందరు స్త్రీలు బిడ్డలను చంకనుపెట్టుకొని వచ్చారు. ఆ విషయం గమనించి, మహాసమరము జరుగుతూ ఉంటే, తల్లులు పిల్లలను వెంటబెట్టుకొని కాంగ్రెసుసభకు వస్తారెందుకు? అన్నాడు.

ఇంతలోనే కాండ్‌స్పీకరు గొట్టములో వాలంటీరు ఎవరో బిగ్గరగా ఒక ప్రకటన చేస్తూ, తప్పిపోయిన బిడ్డయొకటి తిరిగి కన్పించినదని వెల్లడించాడు.

సభలో ఒక ఉపన్యాసమునకు ఇంగ్లీషు తర్జుమా కావలెనని అందరు కేకలు వేశారు. అందుమీదట ఆచార్య కృపలానీగారు యిలా అన్నారు. "శావలసినంత హిందీప్రసంగం జరిగింది. కనుక కొంచెం ఇంగ్లీషుకూడా ఉంటే సుఖంగానే ఉంటుంది. రస్యంతకొరం మసాలాకూడా ఉండవలసిందే అన్నారు.

సభాధ్యక్షులైన కృపలానీగారికి నేటి సభలో ఆయనకార్లు మాత్రమే ఆగ్రహావేశం కలిగింది. మొత్తంమీద చాలాసేపు తమ అధ్యక్షపీఠంలో కాళ్లుజాచుకొని నిశ్చలంగా చేరగిలి పడుకున్నారని చెప్పవచ్చు. సభాపతిని అలంకరించడమంటే ఇదేనా? సభ జరిగినంత సేపు, ఏ ఉపన్యాసమునకూ ఆయన అడ్డుతగిలి ఏరూపమైన హెచ్చరికయున్నూ చెయ్యలేదు.

మహాసభ సమాప్తి

(1 వ పేజీ తరువాయి)

శక్తి కాంగ్రెసులోనే ఇమిడిఉన్నది. కాంగ్రెసు తాను పెట్టుకున్న లక్ష్యాలను అనుసరించలేక, ఈ విషమవ్యాధిని నిర్మూలించజాలకపోయినట్లయితే, సంస్థ శిథిలమై నశించితీరుతుంది. యావన్మంది దేశీయులనూ రక్షించేభారం కాంగ్రెసు వహించాలి. కాంగ్రెసుసేవకులకు, ఆపదలో ఉన్నది ముస్లిమా హిందువా అనేవివక్షణ ఉండకూడదు. కాంగ్రెసు తాను జాతీయ సంస్థవలెలక్ష్యాన్ని నిలబెట్టుకోడంకోసం, తాత్కాలికప్రభుత్వంలో ఒక హిందూ స్థానాన్ని త్యాగంచేసి దానిని ముస్లిం కిప్పగించిందన్న విషయాన్ని మనం గుర్తుంచుకోవాలి.

తొర్పుబెంగాలులోని కాంగ్రెసుసేవకులు కాంగ్రెసుఆశయాలను విడనాడకుండా గట్టిగా ఆణచిపెట్టుకొనిఉన్నట్లయితే అక్కడ ఈ దురంతాలు జరిగిఉండేవి కావు. బీహార్లో కాంగ్రెసుసేవకులు శాంతి పునస్థాపనకు కృషిచేసిన ప్రతిచోటా, అల్లరులు తక్షణమే సమసిపోయినవి. కాంగ్రెసుసేవకుల ప్రచారప్రభావంవల్ల ఇంత త్వరగా అల్లరులు మటుమాయమై పోయినందుకు కొందరు ముస్లింలే ఆశ్చర్యపడ్డారు."

తీర్మానాన్ని బలపరుస్తూ పండిట్ నెహ్రూకూడా ఉపన్యసించాడు బీహార్లో విమానాలమీదనుంచి బాంబులు వేశారనీ, దానిఫలితంగా వేలకొలది హిందువులక్కడ ప్రాణాలు కోల్పోయినారనీ, వీరి మరణానికి బాధ్యత వహించవలసింది తానేనని ఆరోపిస్తూ తనకొక కాంగ్రెసు ప్రతినిధి నిన్నటి సరూపేశంలో ఒకలేఖ అందజేశాడని నెహ్రూ వెల్లడించాడు. బీహార్లో బాంబులు వేశారన్న వార్త శుద్ధ అబద్ధమని నెహ్రూ చెప్పాడు. నవఖాళీలో జరిగిన అల్లరుల గురించి ప్రస్తావిస్తూ అక్కడ 2500 మంది హిందువులు 1200 మంది ముస్లింలమీదికి కలియబడ్డారనీ, మద్రాసు పటాలానికి చెందిన 24 మంది సిపాయీలు అరుపర్యాయములు చెయ్యిచేసుకోవలసి వచ్చిందనీ నెహ్రూ చెప్పాడు. మద్రాసు పటాలానికి, ఈ 1200 మంది ముస్లింలను ఒక నిరాపదమైన ఆ దేశానికి సురక్షితము చేస్తామని బాధ్యత అప్పగించబడింది. సైనికాధికారుల అంచనాప్రకారం ఈసంఘర్షణలో దాదాపు 40 మంది మరణించారు; 50 నుంచి 60 మందిదాకా మరణించి ఉండవచ్చునని అనధికారరీత్యా అంచనా వేయబడింది

పది పదిహేనుమంది హిందువులూ, రమారమి 25 మంది ముస్లింలూ మరణించి ఉంటారని తాను దర్యాప్తుచేయగా తెలిసింది. కాని బీహార్లో కొందరు కావాలని గోరంతలు కొండంతలుగాచేసి అబద్ధపు లెక్కలు ప్రచారం చేశారనీ, వీరు లెక్కలుమాసి తనకు దిగ్భ్రాంతి కలిగిందనీ, నెహ్రూ చెప్పారు. మతవైమనస్యం భారతదేశంలో మొట్టమొదట ఎలా ప్రారంభమైందీ, గత పదిసంవత్సరాలలోనూ పరిస్థితి నానాటికి ఎలా చెడిపోయిందీ, పుట్టుపూర్వోత్తరాల దగ్గర్నుంచీ ఇంతవరకూ జరిగిన సంఘటనలన్నీ వరసగా చెప్పుకుంటూ వచ్చాడు. ముస్లింలీగు ఫాసిస్టు పరికల్పనలను అవలంబించిదన్నాడు హిట్లరు పద్ధతులకూ ముస్లింలీగు పద్ధతులకూ చాలా పోలికలున్నవనీ, ముస్లింలీగు తంత్రాంగంలోని హిట్లరు సూత్రాలను ఆధారం చేసుకొనే నిర్మితమైందనీ నెహ్రూ చెప్పాడు. హిట్లరులాగానే ముస్లింలీగు నాయకులుకూడా విద్వేషమూ హింసా ప్రచారం చేస్తున్నారు.

దేశంలోనంగాని ముస్లిం ప్రజానీకంలోనంగాని లీగు ఎటువంటి నిర్మాణ కార్యక్రమమూ ఆర్థిక ప్రణాళి తయారుచెయ్యలేదు. ముస్లిం ప్రజానీకంలోని అన్నివర్గాలకు తాను ప్రతినిధినని లీగు చెప్పుకుంటూ వచ్చింది; ఇది అసత్యమని రుజువౌతుందేమోనన్న భయంకొద్దీ, ముస్లింలీగునాయకులు తమకు సంబంధించిన ప్రతి విషయాన్నీ గుప్తంగా ఉంచడం మొదలెట్టారు. లీగు కొన్నిచోట్ల చెందిన ఒక ప్రముఖ సభ్యుడు, ముస్లిం ప్రజానీకానికి ఒక నిర్మాణ కార్యక్రమాన్ని తయారు చేయవలసిందని జిన్నాను అడుగగా, ఇటువంటి కార్యక్రమంవల్ల ముస్లింలీగు సంస్థలో వైమనస్యాలేర్పడి పంస్థ విచ్ఛిన్నమైపోతుందని జిన్నా అతనికి జవాబుచెప్పాడు. హిందువులయెడ ద్వేషమే ముస్లింలీగు సభ్యులందర్నీ ఏకత్రం చేసి కూడగట్టుకొని వస్తున్న శక్తిఅనీ, కాంగ్రెసు యెడనూ హిందువులయెడనూ విద్వేషమును ప్రచారం చెయ్యడమే లీగు కార్యక్రమమనీ, జిన్నా అతనికి వివరించాడు. ఈవిషయములన్నీ జిన్నాతో మాట్లాడినలీగు సభ్యుడే తనకు తెలియజేశాడని నెహ్రూ చెప్పాడు.

"నేను రక్తపాతానికి భయపడను. దేశంలో ప్రస్తుతం జరుగుతున్న అంతకలహాలు నన్ను సంక్షోభింపజేసిన మాట వాస్తవమే. కాని ఇటువంటి సంఘటనలన్నింటినీ నుండె నిబ్బరంతో ఎదుర్కొనవాలి. పరిస్థితి బాగుపడుతుందని ఆశిస్తున్నాము. దేశంలో ఒకచోట సంఘటనలు జరిగితే, దానికి ఇతర ప్రాంతాలలో ప్రతిక్రియ జరుగుతున్నది. కాంగ్రెసు ఇంతవరకూ అనేక ఆపదలనెదుర్కొన్నది. మనలో కొందరు ప్రాణాలుసైతం అర్పించవలసివచ్చినప్పటికీ లెక్కచేయకుండా, కాంగ్రెసు ప్రస్తుత విషమస్థితిలో తన బాధ్యతను నిర్వహించి తీరుతుంది." లీగు యొక్క ఫాసిస్టు విధానానికి ప్రతిక్రియగా హిందువులలో ఒక ప్రతికూల ఫాసిస్టు విధానం బయలుదేరింది. దీనిని హిందూ ఫాసిజమ్ అని పేర్కొనవచ్చును. మతము పేరిట ప్రజలను స్వప్రయోజనార్థం వినియోగించుకోడమే ఫాసిజమ్ యొక్క లక్ష్యం.

అన్నిరకాల ఫాసిజమ్‌లూ ఈ లక్ష్యాన్నే అనుసరిస్తవి. నానాటికి పెరిగిపోతున్న ఈ హిందూ ఫాసిజమ్‌లో ముస్లింలీగు ఫాసిజమ్‌కున్న అవలక్షణాలన్నీకూడా కనిపిస్తున్నవి. హిందూ ఫాసిజమ్‌కూడా ముస్లిం లీగు ఫాసిజమ్ అంత వినాశకరము అవుతుందా అని భయపడుతున్నాను. భారతదేశమయొక్క అభ్యుదయానికి ఐక్యతకూ ఈ రెండు ఫాసిజమ్‌లూ శత్రువులే. కాంగ్రెసు బ్రిటిషు ఫాసిజాన్ని రూపుమాపింది ప్రశస్తమైన మన సంస్కృతికీ నాగరకతకూ వినాశము తెచ్చిపెట్టనున్న ఈ ద్విముఖ భారతీయ ఫాసిజమ్‌నుకూడా కాంగ్రెసు అదేవిధంగా రూపుమాపగలదని నాదృఢ విశ్వాసం"

ఆచార్య కృపలానీగారి సభాంతోపన్యాసం

సభను ముగిస్తూ కృపలానీగారు యిలా ఉపన్యసించారు:—

భారతదేశంలో ఉన్న మనము హిందులమైనా మహమ్మదీయులమైనా, క్రయిస్తవులమైనా, మరేమతస్థులమైనా, యీదేశాన్ని విడిచిపెట్టిపోయే వాళ్ళము కాము. మనకు మరొకదేశం లేదు కనుక మనము విధిగా కలిసిమెలిసి ఉండకతప్పదు. అలా సోదరభావంతో ఉండకపోతే, అనేక కష్టాలపాలైపోతాము. ఈ కష్టాలన్నీ అనుభవించిన తర్వాతనైనా, బుద్ధితెచ్చుకొని కలిసియుండక తప్పదు. మనలనందరినీ భగవంతుడు ఒక్కదేశంలో పుట్టించాడు. కనుక, మనలను ఏకంచేసింది భగవంతుడే. భగవంతుడు ఏకంచేసినప్పుడు, మనలను విభక్తంచేయడం ఎవరికిన్నీ సాధ్యంకాదు. మహమ్మదీయులకు హిందువులు హానిచేస్తే ఆ హిందువులు తన సంఘానికే ముప్పు తెచ్చిపెట్టుకొన్నవారవుతారు. అదేరీతిగా మహమ్మదీయులు కూడా గ్రహించాలి.

అహింసాతత్త్వమును నేను గాంధీజీ వద్దనుంచి నేర్చుకున్నాను నేను 1906-1907 సం॥లో దౌర్జన్యాపద్ధతులలో చేరి పనిచేసేవాడను. హింసాతత్త్వమే మంచిదని నమ్మినటువంటివాడను. నేను చాలా ధైర్యంగానే ఉండేవాడిని. ఊరితీస్తారంటేకూడా భయపడేవాడనుకాను. కాని గాంధీజీ బోధించిన అహింసాతత్త్వమును అనుసరించిన తర్వాత గాలి కలిగినంత ఆత్మస్థైర్యము ఆత్మబలము అదివర కెప్పుడూ కలుగలేదు. (హర్షధ్వనులు),

ఈ దేశము ఎప్పటికైనా తరించగల్గితే, అహింసాధర్మముల్లనే తరించాలిగాని, మరొక విధంగా తరించదు. మనలో అనేకవర్గాలవారు, అనేక వర్గాలవారు భిన్నభిన్నముగా ఉన్నారు. మన విదేశీయ ప్రభువుల యెడల మనము దౌర్జన్యబలప్రయోగం చేసినట్లయితే, అట్టి బలప్రయోగమునే మనలో మనమునుకూడా చేసికొనుట సంభవిస్తుంది. ఖడ్గంతో జీవించేవాడు ఆ ఖడ్గానికే బలిఅవుతాడు (హర్షధ్వనులు) ప్రపంచంలో ఆటంబాంబు అనేది ఒకటి వచ్చింది. ఇంతశాలనుంచీ ప్రపంచరాజ్యాలు ఏధోరణిని అనుసరిస్తూ ఉన్నాయో జాగ్రత్తగా ఆత్మపరిశీలనచేసికొని విమర్శించుకోవాలి. లేకపోతే, లోకం ఇంకా అధోగతిపాలు అవుతుంది. భుజబలం ప్రయోగించినంతమాత్రమునచేత అట్టివారిని నేను నిందించను కాని, అహింసాధర్మమునే ఒక కొత్తతత్త్వం వచ్చింది దీనిని నేను అనుసంధించి పరీక్షించి చూచాను. హింసాతత్త్వంకంటె యీ అహింసాతత్త్వం చాలా శ్రేష్ఠమైనదని గ్రహించాను. ఈ నూతన జ్ఞానజ్యోతి వెలిగింపబడినది. మనకు దానితో నిమిత్తములేదన్నప్పటికీ, అదే మనకు ముందుగతి చూపిస్తూ ఉంటుంది.

మీరు అసత్యాలవల్లను, పటేల రాజ్యాంగతంత్రాలవల్లను రాజ్యాంగసమస్యలను పరిష్కరించవలెనని సంకల్పిస్తే ప్రపంచసమస్యలు అందుమూలంగా పరిష్కారంకావు. సోషలిస్టులత్వానికిన్నీ గాంధీతత్వానికిన్నీ ఇదే వ్యత్యాసం— గాంధీజీ చెప్పేది ఏమిటంటే, మీ ఆశయములు ఎంత ఉత్కృష్టమైనవో, మీ సాధనోపాయములుకూడా అంత ఉత్కృష్టంగా ఉండాలి. నికృష్టమార్గముల ద్వారా ఉత్కృష్ట సంకల్పములను సాధింపజాలము. పాశ్చాత్య సోషలిజమునకున్నూ, యీ ముసలికోనుటి బోధించే యీప్రాచ్య సోషలిజమునకున్నూ యిదే తేడా ఈ అహింసాసూత్రమును లోకం రసాహిస్తేనేతప్ప, యుద్ధములుగాని, రక్తపాతంగాని తొలగిపోవు. ఈ తత్త్వాన్ని మీరు నేడు ఆమోదించినా, ఇంకో శతాబ్దానికి ఆమోదించినా ఆమోదించవచ్చు కాని, యీమధ్య గడచే శతాబ్దము మానవకోటికి మహా సంక్షోభకాలంగా ఉంటుంది

దివంగతులైనవారికై పరితపిస్తూ ప్రతిపాదింపబడిన సంతాప తీర్మానములో నేతాజీ సుభాషుచంద్రబోసుగారి పెరు చేర్చలేదు. ఆయన పార్శ్వర్డ్‌బ్లాకుపార్టీ నాయకుడని చెప్పరాదు ఆయన ఒకపార్టీకి మాత్రమే సంబంధించినవాడు కాదు, ఆయన ఆజాదు హిందుఫౌజు నాయకుడుమాత్రమే కాదు. ఆయన యావద్భారతదేశానికి నాయకుడు భారతదేశానికే ఆయన సేవచేశాడు ఆయన ఇంకా సజీవుడై ఉన్నాడనియే నేను ఆశిస్తున్నాను (సభలో మరల మరల హర్షధ్వనులు) ఆజాదు హిందుఫౌజునుగూర్చి నన్ను మాటలాడవలసినదని బొంబాయిజోరీరి. నేను అహింసా తత్త్వమునే అవలంబించి యుండని యెడల నేను కూడా సుభాసుబాబుచేసిన పనులే చేసియుండేవాడను (హర్షధ్వనులు) నేనందుకు సిద్ధపడేవాడనుకాను. ఆరీతిగా



మీ ఆరోగ్యమును వృద్ధిచేసికొను ఆరోగ్యమును నిలిపిబట్టు కొనుము

బలప్రవర్ధినియు, బాగా రుజువు చేయబడినట్టియు

ఈ టానికును వాడుడు

సరిగా పోషణ లేనప్పుడు. వ్యాధులను తట్టుకొను శక్తి సన్నగిల్లును ఈ ప్రమాదములను పోగొట్టుకొనుము. ఆరోగ్య నిర్మాణ కారియగు వాటర్బరీస్ కాంపౌండ్ ప్రయోజనములను పొందుము. వాటర్బరీస్ పునర్నిర్మాణకారియగు టానిక్కు. బల హీనతను పోగొట్టు ద్రవ్యముల చేరికగల మేలైన కాంపౌండు. ఆకలిని హెచ్చించును. జీవితము ఆరోగ్యముగాను, సుఖమయముగాను వుండుటకు అవసరమైన జీవసత్వములను చేకూర్చును.

వాటర్బరీస్ కాంపౌండు

మిక్సు దృఢముగా నుంచును. 346

Phone: 5078. మేము తయారుచేయుచున్నవి Tele: STRAINERS

ఆయిల్ యెక్సుపెల్లర్లు



పోలక్ స్టాండర్డు, ఆక్టడర్సన్ టైపులు నాణ్యమైనవి. ఖరీదులోచౌక. మరియు అన్ని రకాల యెక్సుపెల్లర్లకు విడిభాగములు గూడ దొరకును.

ఉచితపు క్యాటలాగుకు వ్రాయుడు.

THE PUNJAB OIL EXPELLER Co.
Brandreth Road, Lahore. 5(2-112

T.127

టెనార్ సిగరెట్టులు మీ శ్వాస నాళమును బాధించవు

T. 127. tal.

Tenor Cigarettes

JAMES CARLTON LIMITED, LONDON

దాదాపు 60 సం॥లు పేరు పొందిన

రాణిమార్కు పెంకులు



మాత్రమే వాడండి
మీ ఇంటికప్పు భద్రంగా ఉంటుంది
పూర్తి వివరములకు

కాలికట్ టైయిల్ కంపెనీ
సెరోక్ (దక్షిణమలబారు)

అన్నిచోట్లను యేజంట్లు కలరు.

"ప్రతిఓరికి ఒకనర్సు వుండితీరాలి"

కృష్ణా జిల్లా మహిళా సభ తీర్మానాలు

బెజవాడ, నవంబరు 23: కృష్ణా జిల్లా మహిళా సంఘం రవ మహాసభ గవర్నవారంలో ఆరోగ్యశాఖామంత్రి శ్రీమతి ఆచంట రుక్మిణమ్మగారి అధ్యక్షతన అవనిగడ్డలో జరిగింది. శ్రీమతి మూబ్బూరి చుక్కమ్మగారు పతాక వందనోత్సవం జరిపారు. ఆహ్వాన సంఘాధ్యక్షురాలు శ్రీమతి కిలారు వెంకట త్రిపురాంబగారు ప్రతినిధులకూ ప్రేక్షకులకూ స్వాగతం ఇచ్చారు. శ్రీమతి ఈడ్పుగంటి వెంకటరత్నమాంబగారు గతవత్సర కార్యకలాపాల నివేదిక చదివారు. శాసనసభా సభ్యురాలు శ్రీమతి వల్లభనేని సీతామహాలక్ష్మమ్మగారు శ్రీమతి సూర్యదేవర అన్నపూర్ణమ్మగారు చర్చలలో పాల్గొన్నారు.

ఆచంట రుక్మిణమ్మగారు తమ అధ్యక్షోపన్యాసంలో - శాసన సభలలో స్థానిక సంస్థలలో స్త్రీలకు తగినంత ప్రాతినిధ్యం లేదనీ, నూటికి 30 స్థానాలైనా వచ్చేటట్లు కృషి చేయాలనీ అన్నారు. జిల్లాలలో, ముఖ్యంగా గ్రామప్రాంతాలలో స్త్రీలకు ప్రసూతి చికిత్సా సౌకర్యాలు బొత్తిగా లేకుండా వున్నాయనీ, ఈ సౌకర్యాలు కలిగించుకోవడానికి కృషిచేయాలనీ, ఈ విషయంలో తాము శ్రద్ధవహిస్తారనీ అన్నారు.

వినోద విజ్ఞాన ప్రదర్శనాల అనంతరం, శ్రీమతి ఈడ్పుగంటి వెంకటరత్నమాంబగారు, కృష్ణ మహాసభ జయప్రదంగా జరుగుటకు తమకు తోడ్పడినవారికి కృతజ్ఞత వెల్లడించారు.

కార్యవర్గం ఎన్నిక

ఈ సంవత్సరానికి కలగర పిచ్చమ్మగారిని అధ్యక్షురాలుగా, సూర్యదేవర అన్నపూర్ణమ్మగారిని ఉపాధ్యక్షురాలుగా ఈడ్పుగంటి వెంకటరత్నమాంబగారిని కార్యదర్శినిగా, సూరపనేని మనోరమ, సీతంరాజు సీతారామమ్మగార్లను సహాయకార్యదర్శినులుగా, నురుపిళ్ళ భ్రమరాంబగారిని కోశాధికారిణిగా, సూరపనేని నవరత్నం, వల్లభనేని సీతామహాలక్ష్మమ్మ, గోసుగుంట్ల లక్ష్మీనరసమ్మ, వాసిరెడ్డి విశాలాక్షమ్మ, కిలారి త్రిపురాంబగార్లను సభ్యులుగా ఎన్నుకొనడమైనది.

తీర్మానాలు

కాంగ్రెసు ఆశయమైన కర్షక, కార్మిక ప్రజారాజ్యస్థాపనకు ఆంధ్రమహిళలు తోడ్పడవలెననీ, ఆంధ్రరాష్ట్ర మహిళా సంఘంవారు సేవికా శిక్షణ శిబిరాలు పెట్టి స్త్రీలకు శిక్షణ ఇవ్వాలనీ, ప్రభుత్వం వారు శాసనసభలలోనూ, స్థానిక సంస్థలలోనూ స్త్రీల ప్రాతినిధ్యం ఎక్కువ చేయాలనీ పల్లె ప్రాంతాలలో ప్రసూతి చికిత్సా సౌకర్యాలు కలిగించాలనీ, ప్రతి గ్రామంలోనూ శిక్షణపొందిన నర్సును నియమించాలనీ, సాంఘిక ఆర్థిక రంగాలలో స్త్రీకు పురుషులతో సమానమైన హక్కులూ, అవకాశాలూ కలిగించాలనీ, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులుగా బి ఏ యల్ టి లనూ, తెనుగు పండితులుగా విద్వాంసులనూ నియమించాలనీ, ఆ పాఠశాలలలో ఎనిమిదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులను ఉన్నత పాఠశాలలో 4 వ పారంలో చేర్చుకొనడం విధిగా చేయాలనీ నిర్బంధ విద్యా విధానాన్ని అమలు చేయాలనీ తీర్మానాలు చేశారు

ప్రకాశంగారి మంత్రివర్గంలో విశ్వాసం వెల్లడించి, ప్రభుత్వ వస్త్ర విధానాన్ని ఆమోదించారు బందరు హిందూ కాలేజి విద్యార్థుల డిటెన్షను వ్యతిరేక సమ్మెలో పాల్గొనిన లరీచార్జీకు గురి అయిన విద్యార్థులను అభినందించి, ఈసందర్భంలో పోలీసులు పోలీసు అధికారుల అక్రమచర్యలను విచారణ చేయించి తగు దండన తీసుకోవాలనీ కోరారు ఆవరిగడ్డలోని లోకల్ ఫండ్ ఆస్పత్రిని గవర్నమెంటు ఆస్పత్రిగా మార్చాలని కోరారు

బెంగాలు బీహారు దురంతాలను ఖండించారు ఒంగోలు రైలు ప్రమాదానికి గురిఅయినవారి బంధువులకు సానుభూతి వెల్లడించారు మాలవ్యాత్, శాకుమాను లక్ష్మణ్యగార్ల మరణానికి విచారం వెల్లడించారు

పొన్నూరులో వెయ్యి లింగాల శివక్షేత్రం

పొన్నూరు, నవంబరు 21 శ్రీ జగన్నాథదాసుగారు, రాష్ట్రమంతటా తిరిగి వసూలుచేసిన, రెండులక్షల రూపాయలతో నిర్మిస్తున్న వెయ్యిలింగాల శివక్షేత్రాలయం పూర్తికావస్తున్నది ఒక మాసం రోజులుగా వారు వుపవాస మౌనదీక్షతో చేసిన నవరాత్రోత్సవం పూర్తిఅయింది ఆఖరు రోజున పూర్ణాహుతి జరిగింది. దాదాపు 6 వేలమంది ప్రజలచ్చారు అందరికీ అన్నదానం జరిగింది పూర్ణాహుతికి 6 పవళల కొబ్బరికాయలూ, రూ 1500 ఖరీదుచేసే కర్పూరమూ వినియోగించారు

భాషలబట్టి రాష్ట్రాలు

మదరాసు అసెంబ్లీకి పి. వెంకటేశ్వర్లుగారి తీర్మానం

పిల్లలపర్తి వెంకటేశ్వర్లుగారు, మదరాసు అసెంబ్లీలో కమ్యూనిస్టు సభ్యులు, అసెంబ్లీ జనవరి సమావేశమునందు చర్చించుటకై భాషా ప్రయుక్తరాష్ట్రాలగూర్చి ఒక తీర్మానం పంపిరి:— కాన్‌స్టిట్యూయెంటు అసెంబ్లీకి ఎన్నుకొనబడిన సభ్యులంతా ఆ సభలో మున్ముందు భాషాప్రయుక్తరాష్ట్ర విభజన నిశ్చయించి, అందుకు తగిన సరిహద్దు నిర్ణయసంఘము నియమించుటకు తీవ్రకృషిచేయాలని, దేశీయ సంస్థానాలలో పరిపాలన పోటింగు పద్ధతిని రాజ్యాంగ పరిషత్ సభలు ఎన్నుకొని, ఆ సభలే ఆ యా సంస్థానాల పాలనా విధానం నిర్ణయించాలని, యీ తీర్మానం కోరుచున్నది.

ఆదోని దేవాలయంలో హరిజనులకు ప్రవేశం

ఆదోని, నవంబరు 21: ఈ పట్నంలోని రసపుత్రవీధిలో ఉన్న ఆంజనేయస్వామి గుళ్ళో నేడు హరిజనులకు ప్రవేశమిస్తడమయినది. కొన్ని వందలమంది హరిజనులు స్త్రీలూ, పురుషులూ, పిన్నలూ, పెద్దలూ పంతోషంతుప్పిరిగొన్న ముఖాలతో ఆంజనేయ స్వామిని అర్చించారు. ప్రసాదంవారేపంచి పెట్టారు.

బళ్లారిజిల్లా కాంగ్రెసు ఉపాధ్యక్షుడు శ్రీ కె. బలరాంసింగ్‌గారు, కాంగ్రెస్ ప్రముఖులతో ఉదయం 8 గంటలకు మేళతాళాలతో వారి జనవాడకువెళ్లి, హరిజనులను ఊరేగింపుతో దేవాలయానికి తీసుకువచ్చారు. దేవాలయ ప్రవేశానంతరం జరిగిన సభలో బలరాంసింగ్, హార్వీ, కె ఎల్ ఎన్ సోమయాజులుగార్లు అస్పృశ్యతా నివారణా అస్పృశ్యతను గురించి ఉపన్యాసాలు చేశారు ఆగోని రసపుత్ర సమాజమువారు ఈ దేవాలయంలో హరిజనులకు ప్రవేశమిచ్చి ఇతర దేవాలయాల ధర్మకర్తలకు మార్గదర్శకులైనందుకు వారిని అభినందించడంతో సభ ముగిసింది. స్వ వి

పోలీసు కానిస్టేబులుకు కత్తిపోటు

నెల్లూరులో సంఘటన

నెల్లూరు, నవం 23 గత రాత్రి, ఈ వూళ్ళో ఉంటున్న పశ్చిమ గోదావరిజిల్లా 416 నెం సాయుధ రిజర్వు పోలీసు కానిస్టేబులు రంగనాయకులు పేటలో కత్తిపోటుకు గురి అయాడు ఈసందర్భంలో ఈ దినపత్రికలో వివరాలు బయటపడినట్లు తెలుస్తున్నది ఒక అర్థరాత్రి సమయంలో దేవుడిపేటలో ప్రవేశించి డబ్బు హుండీ దొంగతనం చేయబోయాడు కాగా ప్రజలు పట్టుకొని పోలీసులకు అప్పగించారు కానిస్టేబులు ఆ వ్యక్తిని పోలీసు స్టేషనుకు తీసుకుపోయేటప్పుడు దారిలో 50 మంది చుట్టుముట్టి దొంగని విడిపించుకోవడానికి ప్రయత్నించారు ఆ సందర్భంలో ఒకరు కానిస్టేబులును పొడిచి పారిపోయాడు కానిస్టేబులును ఆస్పత్రిలో చేర్చారు. స్వ వి

రాష్ట్రశాంతి కాపాడాలి

ముస్లిం లీగువారి విజ్ఞప్తి

బెజవాడ, నవంబరు 18 ఆంధ్రరాష్ట్ర ముస్లిం లీగు కార్యదర్శి ఎం జహూరుల్లాగారు ఈ దిగువ ప్రకటన చేశారు ఆంధ్ర రాష్ట్రంలో అనాదిగా హిందువులూ ముస్లిములూ కష్టసుఖములలో సోదరులవలె ఐకమత్యంతో మెలగుచున్నారు కొద్దిరోజులముందు కొత్తరకముల వదంతులు వ్యాపిస్తున్నాయి ఇవి ఆకారణములు, నిరాధారములు దేశము బానిసబంధనాలనుంచి విముక్తిచెంది స్వాతంత్ర్యం పొందుతున్న సమయములో ఇట్టి వదంతులు వ్యాపించడము శోచనీయము ఉభయవర్గాల వారూ ఇటువంటివి కలిగితే ఆనోర్యతతో, అనురాగంతో రాష్ట్రశాంతి కాపాడుటకు పూనుకొని వదంతులకు తావులేకుండా చేయాలని కోరుచున్నాము అన్నిచోట్ల శాంతిసంఘాలు ఏర్పరచి ఐకమత్య ప్రబోధం చేయాలని కోరుతున్నాము

పెన్నానదికి డాము

పెన్నానదికి ఈ జిల్లా సోమసిలగ్రామం వద్ద డాము కట్టబోతున్నారు. ఆ డాము కట్టే ప్రదేశం పరిశీలించేనిమిత్తం 25 వ తేదీన అమెరికానుంచివచ్చిన ఇంజనీరింగు నిపుణులు వస్తారని తెలిసింది. స్వ వి

ప. గో. జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

అభివృద్ధి కార్యాలకు ఉపసంఘ నియామకం

పోలవరం, నవంబరు 20: పశ్చిమ గోదావరి జిల్లా కాంగ్రెస్ కార్యవర్గం అవుసరసమావేశం గతవారంలో ఇక్కడ శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణగారి అధ్యక్షతను జరిగింది.

పండిత మదనమోహన మాలవ్యా మరణానికి విచారం వెలిపుచ్చుతూనూ, బెంగాలు బీహారులలో మత కలహాలను ఖండిస్తూనూ, బాధితుల సహాయార్థం నిధి వసూలు చేయాలనీ తీర్మానించారు. ప్రకాశం పంతులుగారి మంత్రివర్గంలో విశ్వాసం వెల్లడిస్తూనూ, వస్త్ర విధానాన్ని బలపరుస్తూనూ తీర్మానం చేశారు.

జిల్లాలో ఖాదీ వుత్పత్తి విక్రయాలు సహకార పద్ధతులద్వారా సాగించుటకు గాను ప్రభుత్వంతో ఉత్తరప్రత్యుత్తరాలు జరిపేనిమిత్తం ఇందుమూరి సత్యనారాయణరాజు, తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి, ముళ్ళపూడి హరిశ్చంద్రప్రసాదరావు, ద్రోణంరాజు లక్ష్మీబాయమ్మ, గరికపాటి వెంకటనరసయ్య శర్మగార్లతో ఒక ఉపసంఘం యేర్పాటు చేశారు.

దొంగవ్యాపారము, లంచగొండితనము, ఆరికట్టేందుకు స్థానిక సంఘాధ్యక్షులూ, జిల్లాకాంగ్రెసు కార్యవర్గసభ్యులూ శ్రద్ధవహించాలనీ, రిపోర్టులు జిల్లాకాంగ్రెసుకు పంపాలనీ తీర్మానించారు.

పఠాన్ హిమాన్ ఖాన్ సాహెబ్, షేక్ ఇస్మాయిల్, కొయ్యల వెంకటస్వామి, బుగ్గే జోసెఫ్, దేవులపల్లి సత్యనారాయణగార్లను జిల్లాసంఘ సభ్యులుగా కోఆప్ట్ చేసుకొని, హిమాన్ ఖాన్ సాహెబ్‌గారిని కార్యవర్గ సభ్యుడుగా నియమించారు.

ఈజిల్లాలో గ్రామాభివృద్ధి కార్యక్రమం అమలుపరచిన 2 ఫిర్కాలకు ఆఫీసర్లుగా ఈజిల్లావారినే నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈఫిర్కా ఆఫీసర్లతో సహకరించి పనిచేసేందుకు రెండు ఉపసంఘాలు ఏర్పాటుచేశారు.

కల్లిండి గంగరాజుగారు స్వయంకార్యగా ఇరిగేషన్ కమిటీ ఒకటి ఏర్పాటుచేశారు

బంజరుభూములను, అధికాహారోత్పత్తి నిమిత్తం పేదలైన దేశభక్తులకే ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ, ఈ విషయమై ప్రభుత్వంతో ఉత్తరప్రత్యుత్తరాలు జరపడానికి గాదిరాజు విశ్వనాథరాజుగారిని నియమించారు

నిరుపయోగ్యమైనట్టి, హరిజనవాడలను తిరిగి కట్టుటకు కావలసిన స్థలములను కైవశంచేసి వీరి హరిజనులకు పునరేమగా ఇవ్వవలెనని ప్రభుత్వమువారిని కోరుతూ తీర్మానించారు

విజయనగరం పట్టణ కాంగ్రెసు సంఘసమావేశం

విజయనగరం, నవంబరు 23 ఈపట్టణ కాంగ్రెసు సంఘ సమావేశం శ్రీ పి పిరభద్రస్వామిగారి అధ్యక్షతను నిన్నను జరిగింది ప్రజాశాంతి మంత్రివర్గముతో విశ్వాసము వెల్లడిస్తూనూ, ఖాదీ క్రమాలికను ఆమోదిస్తూనూ, ఖాదీపనికీ, హరిజనాభ్యుదయ కృషికీ అదే పనిగా ఉండే వర్కర్లనూ నియమిస్తూనూ, స్వచ్ఛంద సేవకదళం స్థాపిస్తూనూ తీర్మానాలు చేశారు

రాతిపలకల గనుల కౌలు రాష్ట్రేతరుల కివ్వరాదు

గజ్జలకొండ గ్రామ కాంగ్రెస్ సంఘంవారి తీర్మానం

గజ్జలకొండ (కర్నూలుజిల్లా), నవంబరు 20 ఈ గ్రామంలోని, సర్వే నం 79 రు భూమిలో తేలబోవు రాతిపలకల గనుల కౌలు పొందడానికి పర రాష్ట్రీయులయిన మార్వాడీలు ప్రయత్నిస్తున్నారు ప్రభుత్వంవారు కౌలు ఆ మార్వాడీలకు ఇస్తే ఈ గ్రామంలోని పేదప్రజకు చాలా కష్టనష్టాలు కలుగుతాయి కనుక ఈ పదార్థంలో ప్రభుత్వంవారు స్థానికులకు ఇవ్వండి కలిగేపని ఏమీచేయరాదు అని ఈ గ్రామ కాంగ్రెస్ సంఘంవారు మెన్నను భూమిరెడ్డి వెంకయ్యగారి అధ్యక్షతను సమావేశమై ఒక తీర్మానం చేశారు

తాడేపల్లిగూడెం తాలూకా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

తాడేపల్లిగూడెం, నవంబరు 18 తాలూకా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం ఈమధ్య సిప్పరలో శ్రీ తుమ్మల వల్లి సత్యనారాయణగారి అధ్యక్షతను జరిగింది ప్రభుత్వ వస్త్ర విధానాన్ని ఆమోదిస్తూనూ, కొత్తగా ఓటరు అయేవారు 10 రూపాయలు ఫీజు కట్టాలన్న విషయం రద్దుచేయాలనీ, జిల్లాబోర్డు స్థానాలలో ఈతాలూకా క్రైస్తవులకొక స్థానం కేటాయించాలనీ తీర్మానాలు చేశారు

కావలెను

చౌకగా లభించు మా శ్రేష్ఠమైన తంబూరెలు యితర టాయిలెట్ వస్తువులు, విప్పు పెట్టెలు. సిగరెట్లు కొత్తవస్తువులు మమ్మగువారికి మంచి షరతులమీద ఏజెంట్లు కావలెను. షరతులు. కాంపిల్సుకు వెంటనే వ్రాయుడు. 8 (2-69)
International (Agencies) Exchange, Railway Road, Lahore.

నోటీసు

బెజవాడ డి॥ మునసబు కోర్టులో
S. C. 788/1946.

వాది: P. M. Batcha Saheb & Co
ప్రతివాది: A. Andrew, Pedapalakaluru, Guntur Dt.

ఖాతాదాఖలా ప్రతివాదివల్ల రావలసిన బాకీరు 189-5-5 రాబట్టుకొనుటకు వాది దావా చేసి యున్నాడు ప్రతివాది నోటీసులు పుచ్చుకొనందున final గా 16-12-46 తేదికి వాయిదా వేసారు వాయిదారోజున పగలు 11 గంటలకు కోర్టుకు హాజరై ప్రతివాది ఆక్షేపణ చెప్పనియెడల యెక్సుపార్టి డిక్రీ కాబడును

Bezwada 19-11-46. } C. Chakravarthy, Advocate for Plaintiff

ఏలం నోటీసు

అల్యూమినియంటాంకులు, పాత్రలు ఇనుపపాయలు, డ్రమ్ములు, పెట్రోలిన్లు, నీతిటిన్లు, ఇనుము, తగరం, ఇత్తడి రాగి, స్క్రాప్‌లు, బక్కెట్లు, కాసవాసంచులు, కప్పుకొనే కంబళ్లు, రెయిన్‌కోట్లు, మర్రులు, బరియన్లు, నిజారులు శువ్వాలలు, దోమతెరలు, దేరాలు, పరుపులు, కీలుసాపలు, కాగితాలు, అట్టబూటులు, చొప్పులు, ఇంక అనేక ఉపయోగపడు సామానులన్ను చార్‌లెట్ పోర్టు 1942 వ సం॥ మాడెల్ 3 టన్ను లారీలన్ను విశాఖపట్టణం సాల్ వేజ్ ట్రాన్సిట్ డిపోయందు 1946 వ సం॥ నవంబరు నెల 29 వ తారీఖు శుక్రవారం ఉదయం 10 గంటలకు, మదరాసు గవర్నమెంటు ఏలదారులను గాలి కంపెనివారు డి. ఆర్. వుత్తరువుచే బహిరంగముగా వేలం వేయుదురు.

స్టేషనరీ

4 డజనుల అయిటములుకంటె యెక్కువ గలిగి, పేరొందిన "వైట్‌లక్" బ్రాండు, స్టేషనరీసామానులకు, ప్రతిపట్టణములోను, నగరములోను ఏజెంట్లు కావలెను. ధారాళమైన కమీషను, జీతముయివ్వబడును. ఏజన్సీకి, కాంపిల్సుకు దరఖాస్తు చేయుడు.

ముఖ్యమైన అయిటముల కాంపిల్సు రు 9/8 పోస్టు తగ్గింపుధరలకు దొరకును.

DEWAN BROTHERS
(Imports & Exports) Stationary Dept.
P. O. Box No: 1192, Bombay.

ప్రబల నిదర్శనమే

జీవిత బీమా ఉన్నతోన్నత ఆశయాన్ని అవ్వయించుకుంటూ, గడచిన కలిసంబంధం మంచి నీతైన అభివృద్ధి గలిగి, హిందూ దేశ మంతటా విండి ఉన్న వేలాది పాలసీ దార్లకు ఒసంగిన అభయమను యొక్క ప్రబల నిదర్శనమే అగ్ర స్థానము అలంకరించిన "ఆంధ్ర". తక్కువ బీమా ఇచ్చు, లబ్ధ హెచ్చు కోరితే "ఆంధ్ర"లో బీమాచేయుండి.

1945 సం॥ క్రొత్త వ్యాపారం 105 శాతం
రివ్యూయల్ తిరుగులిచ్చిన వ్యాపారం 7 %
నిధి - - 75 శాతం
అగ్ని బీమా వ్యాపారము కూడ నివ్వ హెచ్చుచున్నది
స్థాపితము 1925

ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్
హెడ్ ఆఫీసు మచిలీపట్నం
బ్రాంచీలు: గుంటూరు, ఏలూరు, బెజవాడ, రాజమండ్రి, వరంగల్ AIC. 2

బ్రాంచి: ఆంధ్ర యిన్సూరెన్సు బిల్డింగ్సు, తంబుచెట్టి వీధి, జి. టి. మదరాసు.

18 CT. ROLLED GOLD
GUARANTEED FOR 10 YEARS

బజారులో దొరికే అన్నిటికన్నా నాణ్యములోను, మన్నికలోనూ ఉత్తమమైనవి. అన్నిరకాల అభిరుచులకు తగిన డిజైనులు

ప్రతినిధులు లేని ప్రదేశములలో ఏజెంట్లు, స్టాకిస్టులు కావలెను.

మరతులకు, సచిత్రమైన ఉచిత కేటలాగుకు యీక్రిందివారికి వ్రాయుడు:

N. KRISHNAPPAIA & Co.,
Kadri Road MANGALORE. (S. I.)

గర్భముతో నున్నప్పుడు సహాయము

చాలామంది గర్భిణీ స్త్రీలు, విశారవాంతులు మొదలైన జీవిత్లవలన ఆకలి తగ్గుట, విరేచనబద్ధకము, పసరు, పండ్లు లిచ్చుట అను అనేక బాధలు పడుదురు. వీటన్నింటికి కారణము గర్భములోని బిడ్డ యొక్క అవసరములను ఒట్ట తల్లియొక్క శరీరములో కలుగు మార్పులే!

ఈ బాధల నన్నింటికిని ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియా (Phillip's milk of Magnesia) వలసినదని డాక్టర్లుగట్టిగా సిఫారసుచేయుచున్నారు ఈమందు కడుపులోకుడుకొని విశారములను కలిగించుచున్న ఆమ్లమును (Acid) కడుపులో అపాయకరమైన విధమగు వాయువును (Gas) కలుగనీయకుండా అన్నివికారములను కట్టంచి వేయును.

ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియా పేగులను మెల్లగా కదిపి సరియైన స్థితిలో పెట్టి బాధ లేకుండా విరేచనములను కలిగించుచుంచిమందు జీర్ణకోశమును చక్కబరచి శరీరస్థితిని బాగుపరచగలదు పండ్లు తోమునటకు వుపయోగించినచో నోటిలోనుండు పండ్లను చెరుచుచున్న అమ్లమును తక్షణమే తరుచును ఫిలిప్సు ఏవిధమైన అపాయము కలిగించక లేకుండా బిడ్డయొక్కయు తల్లియొక్కయు ఆరోగ్యమును కాపాడును.

అన్ని మంచిదుకాణములలోను కెమిస్టులవద్దను 4 ఔన్సుల సీసాలోను 12 ఔన్సుల సీసాలోను దొరకును లేదు మంచి వావగల మాత్రలుకూడా దొరకును ముఖ్యముగా గర్భిణీస్త్రీలకు యెక్కువ ఉపయోగము. టిలో వేసుకొనగానే తరిగిపోయి విశారములను తీసివేయును V 33

PHYNAZOL

The Ideal SOLID DISINFECTANT

ఇండ్లు ఆసుపత్రులు ఆఫీసులు ఫ్యాక్టరీలు, వీనీహలు హోటళ్లు మొదలైనవాటిలో ఉపయోగించుటకు ఫినజల్ ఆదర్శప్రాయమైనది అన్నిరకముల క్రిములు పురుగులు రోగకములు బొద్దింకలను ప్రాణకంటకమైనది ద్రవరూపమైన ఏ క్రిమినాశకాన్నయిన ఫినజల్ 50 ఇంతం తక్కువ వ్యయంలో ఇమిడునదై శీఘ్రచేయుటకు సులభమైనది వీటిలో చేరికగా కడుగును, చక్కని వాసన కలది

బెంగుళూరునందలి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ హెల్తువారి బాక్టీరియలాజికల్ శాఖవారిచే ఫినజల్ పరీక్షింపబడి సంతృప్తికరమైనదని నిర్ణయించి చేయబడినది. ఆర్. డబ్లియు కోఎఫిషియంటు (R W Co efficient) 5 నుండి 6 లోపునవుండి స్ట్రాంగ్ ఎసిడ్లనుగా నున్నది

వివరములకు

INDIA WATERPROOFING & DYEING WORKS
DHARAMTALA STREET, CALCUTTA.

జె. డబ్ల్యు. డిపోన్ వారి టానిక్

విదేశవస్తు వేమీ లేనిది

బిడ్డల ఆరోగ్యమునకు

పసిపిల్లల వైద్యమున ప్రత్యేక నిపుణులు డాక్టర్ బి యస్ యన్ - ఆర్ బి యం. పి గారు మూలికలతో తయారుచేయుటచే ఏ వ్యాధులకైన నివారణ చేసి సర్వ ఇంద్రియములకు బలము కలిగించునదిగా నున్నది మొదటి మోతాదుతోనే గుణము కలియును ఒకసారి ఉపయోగించిన వారు యితర రకముల నక్కర లేదనుచున్నారు

చూలింతలు, బాలింతలు గూడ వుపయోగింపవచ్చును వివరము లన్ని కీర్తిగల డాక్టరుగారి ఫోటో గుర్తుతో బాటు మందుల పాపులంతోనూ అన్ని ఎంగళ్లలోనూ రు 1-8-0 కు మించకుండా తెమ్మనిరి

గుణము తెలుసుకొనుటకు
కాంపిలు సీసా రు 0-8-0

వర్తకులకు ప్రత్యేక సౌకర్యములున్నవి వివరము తెలుసుకొండి

యేజంట్లు

వి. యస్. నారాయణ సన్సు,
హెడ్ ఆఫీసు, కాకినాడ
వి. రాజగోపాలన్,
బజ్జిగారి వీధి, విజయవాడ

వర్షఋతువున

త్రివిధ మగు రక్షణ

ఇదిగో వస్తున్నారీముగ్గురూ మందహాసంతో బెంగాల్ వాటర్ ప్రూఫ్ ధర్మమా అని తలలకు వానటోపీలు, శరీరాలకు వానకోట్లు, కాళ్ళకూ పాదాలకూ గం బూట్సు వేసుకు ఆ పాదముద్రం పరిరక్షితులై వర్షంలో నిశ్చింతగా, ముదహాసంగా ఇదిగో వస్తున్నారు వీరు

బెంగాల్ వాటర్ ప్రూఫ్ వర్క్సు ఇచ్చే త్రివిధ రక్షణలో మీరకూడా ఈ వర్ష ఋతువంతే నవ్వుతూ ఉండగలరు.

DUCKBACK INDIA'S FAVOURITE RAINWEAR

తయారుచేసినవారు

బెంగాల్ వాటర్‌ప్రూఫ్ వర్క్సు (1940) లిమిటెడ్.

కలకత్తా — నాగపూర్ — బొంబాయి

నేదతీర్చు సిగరెటు

ప్యాసింగ్ షో సిగరెట్లు నేదదీర్చు గుణమునకు ప్రసిద్ధిగాంచినవి.

అవి ఎక్కువ ఆరోగ్యవరిస్థితులలో, శ్రేష్ఠమైన పుగాకునుండి తయారు చేయబడినవి.

3 అణాలకు 10

PASSING SHOW

P.S. 94



గోల్డన్ బంగారు నగలు

4 ఆభరణాలు వెల్‌వెట్ పెట్టెతోసహా రూ. 5-12 0. తపాలా ఖర్చులు 0-12-0

నవీనపద్ధతులపై తయారుచేయబడిన సరిక్రొత్త డిజైన్లు చూచుటకు తళతళమెరుస్తూ శుద్ధ బంగారు నగలవలె కనువిస్తవి. స్త్రీలు చూచిన చాలా సంతోషింతురు. అన్నిమతములవారు ఉపయోగించవచ్చు. ప్రక్కపటములో చూపబడిన 1 సెట్టు ఆభరణాలు వెల్‌వెట్ పెట్టెతోసహా రూ. 5-12-0 మాత్రమే. ఆభరణాల వివరణ:-1 జత న్యూ మాడల్ గాజులు, 1 జత సినిమాస్టార్ అను క్రొత్తరకం లోలకులు, 1 మెడగొలుసు (చైను), 1 ప్రత్ కట్ ఉంగరము.

THE PHOTO AGENCY(AP.) 8. BEAT, G. T.. MADRAS. ది ఫోటోఏజన్సీ(AP)18, బీట్. జి. టి. మద్రాసు

Edited, Printed & Published by S. Sambhu Prasad at the ndhra Patrika Press, No. 7, Thambu Chetty St., G. T., Madras

నల్లగొండ జిల్లాలో సైనికశాసనం

ఆశ్విక దళాల సమీకరణ
నిజాం ప్రభుత్వ ధోరణి :

బెజవాడ, నవంబరు 24: నిజాం సంస్థాన లోని నల్లగొండ జిల్లాలో నిజాం ప్రభుత్వంవారు ఈ 20 వ తేదీనుంచీ సైనికశాసనం అమలు చేశారని నిజాం రాష్ట్ర ఆంధ్ర మహాసభ కార్యదర్శి శ్రీ రావి నారాయణరెడ్డిగారు ప్రకటించారు. గత వారంలో ప్రభుత్వ సైనికులు గ్రామాలను ముట్టడించి 4 రిని చంపారు. 50 మందిని గాయపరిచారు. 700 మందిని అరెస్టు చేశారు. ప్రజలను భీతావహుల్ని చేస్తున్నారు. ఆశ్వికదళాల సమీకరణ జరిగినట్లుకూడా తెలుస్తున్నది. అని ప్రకటిస్తూ ఈ విషయంలో అన్ని పక్షాల నాయకులూ జోక్యం చేసుకోవాలని శ్రీ నారాయణరెడ్డిగారు విజ్ఞప్తి చేస్తున్నారు.

గుంటూరుజిల్లా విద్యార్థి కాంగ్రెస్ మహాసభలు

గుంటూరు, నవంబరు 18: ఈ జిల్లా విద్యార్థి కాంగ్రెస్ 3-వ మహాసభలు గత వారం రేపల్లెలో జరిగాయి. ఎన్. వి. ఎస్. ప్రసాదరావుగారు అధ్యక్షత వహించారు. ఆలూరి పట్టాభి నారాయణరావుగారు ప్రారంభోపన్యాసం చేశారు. భువుకుల వెంకటేశ్వర్లుగారు పతాక వందనోత్సవం జరిపారు. జిల్లా వివిధప్రాంతాలనుంచి 151 మంది ప్రతినిధులు హాజరైనారు. ఆహ్వానసంఘాధ్యక్షుడు పొన్నాడ శ్రీరామమూర్తిగారు ప్రతినిధులకు స్వాగత మిచ్చారు. భూపతి కోటేశ్వరరావు ప్రభృతులు ఉపన్యాసాలు చేశారు. కొత్త సంవత్సరానికి పి. బలరామయ్య, కె. కోటిరెడ్డిగార్లు అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నిక అయారు.

చిట్టివలస జూట్ మిల్లుతగాదా
పరిష్కర్త నియామకం

చిట్టివలస జూట్ మిల్లు తగాదాలను పరిష్కరించేందుకు ప్రభుత్వంవారు ఒక జిల్లా జడ్జీని పరిష్కర్తగా నియమిస్తారని తెలుస్తున్నది.

ప్రచారశాఖ డైరెక్టర్ల సమావేశం

భారతప్రభుత్వ ప్రచారశాఖ సభ్యుడు సర్దార్ వల్లభాయ్ పటేల్‌గారు ఈనెల 30-న నాగపూరు విశ్వవిద్యాలయ స్నాతకోపన్యాసం చేయడానికి అక్కడికి వస్తున్నారు. ఆ సందర్భంలో వివిధ రాష్ట్ర ప్రభుత్వాల ప్రచారశాఖల డైరెక్టరులను సమావేశపరుస్తారని తెలుస్తున్నది. చెన్నరాష్ట్రంనుంచి ప్రచారశాఖ డైరెక్టరు శ్రీ చావలి హనుమంతరావుగారు ఆ సమావేశంలో పాల్గొంటారు.

అనంతపురం మునిసిపల్ చైర్మన్ రాజీనామా

అనంతపురం, నవంబరు 21: అనంతపురం మునిసిపల్ కౌన్సిలు సమావేశము మొన్న సాయంకాలం జరిగింది. మునిసిపల్ ఆఫీసులోని గుమాస్తాలు పని చుకుకుగాచేసి తమ వేతనములపై త్వరగా చర్య గైకొనవలెనని కోరు ఒక తీర్మానముపై చర్చజరిగింది. కొందరు సభ్యులు ఆఫీసు పరిపాలనా విషయమైన అనుదిన కార్యక్రమములో జోక్యము కల్గించుకొనుట బాగుగాదని అభిప్రాయపడి, అసలు తీర్మానము ఓడిపోవుటచే చైర్మన్ రావ్ సాహెబ్ యస్. శ్రీనివాసులుంగారు తమ అధ్యక్షపదవికిని, కౌన్సిలరు పదవికికూడా రాజీనామానిచ్చిరి. (స్వ. వి.)

ఏలూరు తాలూకా గ్రామోద్యోగుల సమావేశం

గుండుగొలను, నవంబరు 18: ఏలూరు తాలూకా గ్రామోద్యోగుల సమావేశము, పశ్చిమ గోదావరిజిల్లా గ్రామోద్యోగుల సంఘ కార్యవర్గసమావేశము శ్రీ బందా విశ్వన్నగారి అధ్యక్షతను నిన్న ఈవూళ్లో జరిగాయి. గ్రామోద్యోగుల వసతి నిమిత్తం ఏలూరులో ఒక భవనం నిర్మించుకోవలెననీ, అందుకు కావలసిన స్థలం ఇప్పించవలసిందిగా జిల్లాకలెక్టరుగారినీ ఏలూరు మునిసిపల్ చైర్మనుగారినీ కోరవలెననీ కార్యకర్త సభ్యులు ఫిర్కాలవారీగా సంఘాలు ఏర్పరచి ఇందుకు సొమ్ము సేకరించవలెననీ తీర్మానించారు. ఏలూరు తాలూకా గ్రామోద్యోగుల సంఘానికి పాలమారం సీతారామయ్యగారిని అధ్యక్షుడుగా భోగరాజు రామమోహనరావుగారిని కార్యదర్శిగా ఎన్నుకొన్నారు.

కీర్తిశేషులు

రాజమండ్రి వీరేశలింగం హైస్కూలు తెలుగు పండితుడు శ్రీ వారణాసి సూర్యనారాయణ శాస్త్రిగారు 52-వ ఏట, మొన్న 18-వ స్వర్గస్థులయ్యారు.

మార్కాపురం న్యాయవాది ప్రముఖుడు శ్రీ కోనాసత్యనారాయణ రావుగారు 40-వ ఏట మొన్న 20-వ దివంగతులయ్యారు.

ఆం. వైద్యసంఘం ప్రభుత్వం గుర్తించాలి

ఆంధ్రమెడికల్ కాన్ఫరెన్సు తీర్మానాలు

ఏలూరు, నవంబరు 21: డా॥ ఎం. వి. కృష్ణారావుగారి అధ్యక్షతను జరిగిన ఆంధ్రమెడికల్ కాన్ఫరెన్సువారు ఈ దినవ తీర్మానాలు చేశారు:

ప్రభుత్వంవారి రిజర్వులో తలపెట్టి, మళ్లీ నిలుపుదలచేసిన, విశాఖపట్టణం మెడికల్ కాలేజీ, కింగుజార్జి ఆస్పత్రుల పునర్నిర్మాణం త్వరలో పూర్తిచేయాలనీ, 1947 జూలైనుంచి, కాలేజీలో 'ప్రిపు' పద్ధతి ప్రవేశపెట్టి కనీసం 10 మంది విద్యార్థులకు అందు ప్రవేశమివ్వాలనీ కోరడమైనది. ఈ విషయంలోనూ, గవర్నమెంటు ఉద్యోగాల్లో ఆంధ్రవైద్యవట్టభద్రులకు ఉచితస్థానం లభింపజేయడంలోనూ, తగిన విధానాలు సూచించవలసిందిగా ప్రభుత్వంవారు ఆంధ్రమెడికల్ అసోసియేషన్ అధ్యక్షుణ్ని కోరాలనీ తీర్మానించడమైనది.

ప్రభుత్వంవారు వెంటనే ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆంధ్ర, దక్షిణ భారతశాఖలను అధికారిత్వాన్ని గుర్తించాలనీ, వారు ముందీ రాజధానిలో ప్రవేశపెట్టనున్న వైద్య, ప్రజారోగ్యాభివృద్ధి ప్రణాళికల విషయంలో ఈసంఘాల సలహా తీసికోవాలని తీర్మానించారు.

కలకత్తా మతకలహాలవల్ల తమచుట్టుపుల కు ఆటంకంకల్గి అలాడుతున్న 40 మంది ఆంధ్ర వైద్య విద్యార్థులకు మరేరాష్ట్రంలోగాని, ఈరాష్ట్రంలోనేగాని, విద్యా పూర్తి చేసుకునేందుకు తగిన వసతులు కల్పించాలి.

వైద్య కళాశాలలో విద్యార్థులు చేర్చుకోడంలో నూటికి 80 మందిని సమర్థతను బట్టి, చేర్చుకోవాలనీ మిగిలిన సీట్లలో, నూటికి 10 సీట్లు డాక్టర్లబిడ్డలకు ప్రత్యేకించాలనీ, సాధ్యమైనంతమంది స్త్రీ విద్యార్థులను చేర్చుకొని, తర్వాత 5 సంవత్సరములకు తక్కువకాకుండా ప్రభుత్వం కొలువు చేసే మరతులపైని వారికి ఉచిత విద్య, స్కాలర్‌షిప్పులు యివ్వాలనీ తీర్మానించారు.

ప్రభుత్వమే రాజధానిలో వివిధప్రాంతాలలో మందుల, యితర ఔషధద్రవ్యములు తయారుచేసే కర్మాగారాలు ఏర్పరిచి కష్టశక్తిని ఔషధాలు సప్లై చేయాలి

జూనియర్ కమిటీవారి శిక్షణాలు ప్రభుత్వంవారు సాధ్యమైనంతత్వరలో అమలుపర్చాలనీ, ప్రస్తుతం స్థానికసంస్థల ఆధీనంలోని వైద్యోద్యోగులను ప్రభుత్వోద్యోగుల క్రింద మార్చాలనీ, స్థానికసంస్థల క్రిందగాని, గవర్నమెంటు క్రిందగాని రూరల్ డిస్పెన్సరీలలో పనిచేస్తున్న వైద్యులందరికీ కనీసం నెలకు రు 100/-లు భృతి, అద్దె, యితర ఖర్చులనిమిత్తం రు 18/- యిచ్చే ఏర్పాటు చేయాలనీ, హక్కుగల సజ్జనులుగా పనిచేసేవారందరికీ నెలకు కనీసం రు 100/- జీతం ఏర్పర్చాలనీ, పాలు ఉత్పత్తి, వెల, సరఫరా కంట్రోలుచేసి, అవసరమైన వారికివి సరిగా అందేట్లు చేయాలనీ తీర్మానించారు.

తరువాత డా॥ దుగ్గిరాల రాజశేఖరరావుగారిని ప్రధాన కార్యదర్శిగానూ, క్రియాకులు ఎస్. రామారావు, డి గోపాలరావు, సుఖవనంగార్లను సహాయ కార్యదర్శులుగానూ ఎన్నుకున్నారు.

కొల్లేరు వరదలు

15000 ఎకరాలలో
పరిపంట నష్టము

ఏలూరు, నవంబరు 22: గతవారమంతా కురిసిన విపరీత వర్షాలవలన కొల్లేరు వరదలై పారుతోంది. ఆ ప్రాంతంలో సాగు అయి బాగా పండుతుందనుకొన్న సుమారు 15000 ఎకరాల్లో పరిపంట అంతా మునిగిపోయింది. రైతు పంటకోయుటకుపనిలేకగాక అవస్థపడుతుంటే నీటిలో 'సురక' అనే చేప ప్రత్యేకంగావరికంకులు తినివేస్తోంది. కొంతమంది పడవల సహాయంతో కంకులు మాత్రం కోసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. కాని అందువల్ల చాలా గింజ నష్టం అవడమేకాకుండా పనుగ్రాసం పూర్తిగా పోతుంది. (స్వ. వి.)

రైసుమిల్లులు సహకార సంస్థల స్వాధీనం చేయాలి

బెజవాడ, నవంబరు 19: వడ్డెశోభనాద్రిగారు ఈ దినవ ప్రకటన చేశారు. ప్రభుత్వంవారు ధాన్యం ఉత్పత్తిదారుల వినియోగదారుల సహకార సంఘాలు స్థాపిస్తామని ప్రకటించారు. ఇది చాలదు. ఆయా ప్రాంతాలలోని రైసుమిల్లులను ఈ సహకార సంస్థల స్వాధీనం చేయాలి. అవసర వస్తువులన్నీ కంట్రోలుచేసి ఈ సంస్థలద్వారా సరఫరా చేయాలి. ఇటీవల వానలవల్ల పంటలకు చాలా నష్టంకలిగింది. దాన్యంధర నూటికి ఏభైశాతంలు పెంచాలి బోనస్ ఇచ్చేకాలం మరి 15 రోజులు పొడిగించాలి.

మదరాసు ధరలు

మదరాసు, నవంబరు 25:

వేరుసెనగ: (181 పౌ 1-కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం మెడికల్ (సీల్డ్ టాస్కుతోసహా) కప్పు ఆఫీసు వల 91-0-0, 92.0-0 బజారువెల 97-0-0.

వేరుసెనగనూనె: ఇంగ్లీషుకాండి (500 పౌనుగలది.) 1-కి చెక్కురకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ (సీల్డ్‌టాస్కుతో సహా) మదరాసు, 239-0-0 240-0-0 కంట్రోల్ ధర. టెంకాయనూనె 88 పౌనుగల డబ్బా 41-0-9 అముదం మిల్‌డిలెవరి ఎక్సుపెల్లరు పన్ ఇంగ్లీషు కాండి 500 పౌనులంగలది 280-0-0, చక్కెర: ఉయ్యూరు "హోస్పేట" 65-4-6, ప్యాక్. 68 5-6 హట్సా 68-8-0.

బంగారు- నిండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు పసరసు 1 కి ఎద్దర్లుబొమ్మ వల 67-12-0 పెట్లాబంగారు తులం 108-12-0 మూసబంగారు 102-8-0 సీసు పెండి తులము 100 కి (రాడి) 152-8-0 తులం పెండి 1 కి 1-9-0.

నూలుధరలు

మధురమిల్లు:—20 నెం. బూడిదరంగు (10 పౌ) రూ. 12-1-0 40 నెం బూడిదరంగు (10 పౌ) 17-14-0, 60 నెం. బూడిదరంగు (5పౌ) మెందటిరకం 18-4-0. 80 నెం, బూడిదరంగు (5 పౌ) 24-4-0. కోయంబుత్తూరుమిల్లు:— 40 నెం కాయధేను (10 పౌ) 17-14-0.40 నెం. ఇతర రకాలు (10 పౌ) 17-14-0. 60 నెం కాంతారి (5 పౌ) 18-4-0 60 నెం. అలగప్ప కొచ్చిన్ (5 పౌ) 18-4-0. 60 నెం. (5పౌ) స్టాకులేదు 80 నెం. ఇతరరకాలు (5 పౌ) 24-4-0, పైత్యేకట్టు యితరఖర్చులు ప్రత్యేకం

ఉజ్వలమైన సతీత్వము

పండితలడిగోపాలాచార్యులవారి

అరుణ

గర్భాశయరోగ నివారిణి.

అరుణ ఋతు దోషములను పోగొట్టి పరిపూర్ణ స్త్రీత్వమును ప్రసాదించగల స్వయం సంపూర్ణమగు ఔషధము. అట్టి దానిని విముఖక సేవించినట్లయితే, మిమ్ము ఆరోగ్యవంతులను జేయుటయేగాక, మీ జీవన పరమావధి యగు ఆనందానందమును తప్పక యొసగును.

ఆయుర్వేదాశ్రమం, లిమిటెడ్
టి-నగర్.... మద్రాసు.

EASTERNS 370.

కావలెను

మంగుళూరు, మధుర, కన్ననూరు, కాలికట్టులందు తయారు చేయబడిన చేనేతవస్త్రములు, ఉన్నిరగ్గులు, శాలువలు, అల్లికకుట్టులు మున్నగునవాకి డిస్ట్రిబ్యూటరులు కావలెను. లైసెన్సు నెంబరు తెలిసు చేయుచు మరతులకు యీ క్రిందివారికి వ్రాయుడు :— ASHER & Co,
East Marret Street, Madura.

మద్రాసు రేసులు
1946-47
నవంబరు మీటింగు
30-11-46 శనివారము

MANI'S TUTORIAL COLLEGE,
Luz, Mylapore.
Brilliant Results in all Exams.
B. A., B. Com & Inter.
Andhra University 100% Madras University 82%
Classes in Full Swing ! Join at Once !!
Apply to:—
Ghaly Narayana M. A., L. T. Prof. N. S. Mani M. A.,
Head of English Dept. Principal.

FOUNTAIN PENS. Telegram. Ambitions
For Better Choice and Selection ask for—
PARKAR, SHEAFFERS
and Various kinds of U.S.A. and English Fountain Pens
STATIONARY & BLADES
can be had at very reasonable rates. Please contact with
THE ORIENTAL TRADERS,
Anand Bhuvan, Princess Street, Bombay No. 2.



ఖచితమునకు తోడు
గట్టిదనము

గడియార మనగా కాలమును నిక్కచ్చిగా చూపించే సాధనము. గంటలు, నిమిషములు, క్షణములతో సహా మిగుల కచ్చితముగా వేళను తెలియజేయుట దాని ముఖ్యవిధి—ఏదో ఒకనాడు, ఒకవారము దూరమే గాకుండ సంవత్సరముల కొలది ఆ రీతిగా పనిచేయవలెను.

వెస్టెండ్ గడియారములు మంచి మని దేశమెల్లా వాటికున్న కీర్తినిబట్టి. కాలము ఖచితముగా చూపుట వాటి ప్రధాన లక్షణము ఉత్పత్తి చేయునప్పుడు ప్రత్యేకవిధియములోను అత్యంత జాగరూకత వహించుటచేత యీ కీర్తివచ్చింది ఖచితమునకు తోడు గట్టితనము దీనిలో విశిష్టత. యివన్నియు కలిసి "వెస్టెండ్ గడియారములు. డబ్బుకో కొనగల శ్రేష్ఠమైన గడియారములు.

దానినంత దిగుమతులు లేకపోవుటవల ప్రకటించిన రకముల నన్నిటినీ నష్టయి చేయుటకు వీలుకాకపోవచ్చును. ఐనప్పటికి సాధ్యమైనంత వరకు స్టాకునుండి ఆర్డరు నిర్వహింపబడును.

వెస్టెండ్ వాచ్ కంపెనీ
బొంబాయి & కలకత్తా.

బొప్పాళ, మా న్యూ కాలిబర్ "జి" (టైపు)

గేట్ లూప్ రెక్టాంగులరు (క్రిందిది)

WEST END WATCH Co.
BOMBAY & CALCUTTA

ఢంకా బజాయో! బజాయో ఢంకా!

ఆంధ్రచలన చిత్ర ప్రపంచంలో ప్రభాతం!

శ్రీ సూర్యకళా ఫిలిమ్సు లిమిటెడ్., (విశాఖపట్టణం) వారి ప్రథమ కానుక!

"భట్టి విక్రమార్క"

నటీనటులా?

పాతవారూ!-పాతవార్ని మరిపించే కొత్తవారూ!-ఏర్పికూర్చిన పుష్పాలు!-తెనుగుతోటలోని అనాఘ్రాత పుష్పాలు!

* వింధ్యారాణి * సంధ్యారాణి * సువర్ణమాల *

హాస్యనటులు! బొండాం గిండాం - ఇంకా ఇంకా - పాతవారున్నూ -

నిర్మాణమా?

నేడు ప్రాక్పశ్చిమదేశాల్లో, అఖండఖ్యాతిగాంచుకున్న, భారతమాత గర్భశుక్తి ముక్తాఫలమనంబడుచున్న భారతీయ సిద్ధహస్తులకు నిలయం - దర్శకాగ్రేసరులకు జన్మభూమి - కళాదేవి కాలయం - అట్టి పునాహ నగరంలోని స్టూడియో - అది ఏది? - విజయవాడ త్వరలో -

పర్యవేక్షణ: అద్వితీయ మహారాష్ట్ర ప్రతిభాశాలి శ్రీయుత దాదాసాహెబ్ టోర్నే.

దర్శకత్వం: స్థానం నరసింహారావు.

స్క్రీన్ ప్లే, అసోసియేట్ డైరెక్టర్: వి. ఆర్. శృంగారం. ప్రొడక్షన్ యెగ్జిక్యుటివ్: వి. జె. గోపాలసింగ్. రాబోయే ప్రకటనలో తక్కిన వివరాలు.

వివరములకు:—శ్రీ మాచిరాజు సుబ్బారావు, మేనేజింగు డైరెక్టరు.

శ్రీ సూర్యకళా ఫిలిమ్సు లిమిటెడ్.,
విశాఖపట్టణం.